అర్జీలను వేగవంతంగా పరిష్కరించండి : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జెసి, ఆర్‌డిఒ సత్యనారాయణ హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్‌ఎల్‌ఎ, రీ ఒపెనింగ్‌కు వెళ్లకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలతో పేదలపై పెనుభారం

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణల వల్ల పేదలపై పెను భారం పడుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఎన్‌జిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల ఒకటి నుంచి వస్తున్న బిల్లులు చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారని, ఎండ తీవ్రతను తట్టుకోలేక విద్యుత్ ఎక్కువ వినియోగించుకున్నారని అందుకే బిల్లులు ఎక్కువ వస్తున్నాయని ప్రభుత్వం ప్రజలను మభ్యపరుస్తున్నదని తెలిపారు. వైసిపి ప్రభుత్వం విద్యుత్ బిల్లులతో ప్రజల నడ్డి విరుస్తోందని వాపోయారు. ఒకేసారి మూడు రకాల ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల భారాన్ని ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మోపిందదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వినియోగించుకున్న విద్యుత్‌కు బిల్లులు కట్టినప్పటికీ, ప్రభుత్వం లోటు చూపిస్తూ, గతంలో వాడుకున్న విద్యుత్‌పై సర్దుబాటు ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు వినియోగించుకున్న విద్యుత్‌కు ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.2900 కోట్లు భారం మోపారని అన్నారు. ఇప్పటికే 11 నెలలు సంబంధించి నెలకు యూనిట్‌కి 20 పైసలు చొప్పున వసూలు చేస్తున్నారని, మరో 25 నెలల పాటు ఇది కొనసాగనుందని తెలిపారు. ప్రస్తుతం వాడుకున్న విద్యుత్‌కు మాత్రమే కాకుండా, గతంలో వాడుకున్న విద్యుత్‌కు మూడు రకాలుగా యూనిట్‌కు 80 పైసలు చొప్పున వసూలు చేయటం దారుణమని అన్నారు. సుమారు రూ 6 వేల కోట్లు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రత్యక్షంగా భారం మోపిందని తెలిపారు. గత సంవత్సరం ఛార్జీలు పెంచారని, శ్లాబులు మార్చి రూ.1500 కోట్లు భారం పడిందని, అది ఈ సంవత్సరం కూడా కొనసాగుతోందని అన్నారు. ఫిక్స్ చార్జీలు, కస్టమర్, సర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం పేరుతో కళ్ళకి కనపడకుండా మరిన్ని భారాలు ప్రజలపై మోపారని వాపోయారు. కేంద్రంలోని మోడీ సర్కార్ తెచ్చిన విద్యుత్ సంస్కరణను తూచా తప్పక అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల జేబులు నింపుతోందని తెలిపారు. బొగ్గు, ఇంధనం పేరుతో ఆదానీ తదితర కంపెనీలు కోట్లు కొల్లగొట్టాయని, ఆ భారం ఇప్పుడు ప్రజలపై మోపుతున్నారని అన్నారు. ప్రతిపక్ష పాత్రలో ఉన్నప్పుడు విమర్శించడమే తప్ప, విధానాల విషయంలో సంస్కరణల ప్రమాదాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం, వామపక్షాలు మాత్రమే విద్యుత్తు నియంత్రణ మండలి సమావేశాలలో సర్దుబాటు చార్జీలపై నికరంగా పోరాడుతున్నాయని వివరించారు. విద్యుత్ రంగంలో ప్రత్యామ్నాయ విధానాలు కావాలని, ప్రయివేటీకరణ విధానలు పోవాలని పేర్కొన్నారు. తక్షణమే అన్ని రకాల ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీలు రద్దుచేసి ప్రభుత్వమే భరించాలని, సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు చేయాలని, ప్రయివేటీకరణ విడనాడి ప్రభుత్వ రంగంలో విద్యుత్ కొనసాగాలని, విద్యుత్ కొనుగోలులో అవినీతి అరికట్టాలని, బడా కార్పొరేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం విద్యుత్ ఛార్జీలభారం పైన, ప్రమాదకర విధానాల పైన పోరాటం కొనసాగిస్తుందని, ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.రవికుమార్ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

విద్యార్థికి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రోత్సహకాలతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందని కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం రాయచోటి లయ గార్డన్‌లో 2022-23వ సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో జిల్లా స్థాయి టాపర్స్‌ను 'జగనన్న ఆణిముత్యాలు' ద్వారా సత్కరించి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి రామచంద్ర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగనన్న ఆణిముత్యాలు తీసుకొస్తారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న నగదు అవార్డును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాగా కష్టపడి చదివితే విజయాలు సాధించవచ్చున్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేంతవరకు కష్టపడాలన్నారు. విద్యార్థుల్లో తమ నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. చదివితే ఏదైనా సాధించవచ్చు అన్న ఉదాహరణ తానే అన్నారు. తాను చదువుతున్నప్పుడు ఇలాంటి అవకాశాలు లేవన్నారు. పేదల తలరాతలు మార్చేది చదువు ఒక్కటే అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులు సాధించిన మార్కులకు జిల్లాస్థాయిలో ప్రోత్సాహం కింద నగదు బహుమానం అందజేయడం చాలా గొప్ప విషయం అన్నారు. మహనీయులు అంబేద్కర్ లాంటి జీవితాలను విద్యార్థులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన తదితర పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలల బేలోపేతం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు రాష్ట్రంలో గొప్ప ర్యాంకులు సాధించారని చెప్పారు. రాష్ట్రంలో జిల్లాకు రెండో ర్యాంక్ రావడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు అందరూ కూడా తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా లక్ష్యం చేరుకునే వరకు కృషి చేయాలన్నారు. జగనన్న ఆణిముత్యాలు పథకం విద్యార్థులకు వరం లాంటిది ఎమ్మెల్సీ ఎం.వి రామచంద్ర రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. అమ్మఒడి పథకం కింద ఈ నెల 28న రూ. 6 వేల కోట్లను ప్రతి తల్లి ఖాతాలోకి జమ చేస్తారన్నారు. ప్రతి తల్లి తమ పిల్లలను పాఠశాలకు పంపించాలనే ఉద్దేశంతో పథకాన్ని తీసుకొచ్చారన్నారు. స్కూల్ తెరిచిన వెంటనే జగనన్న విద్యా కానుక కింద రూ. 2400 వెచ్చించి పుస్తకాలు, బ్యాగులు, షూ తదితర అన్నీ కూడా ఈ నెల 12 అందజేశారని చెప్పారు. అనంతరం 48 మంది విద్యార్థులకు నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్‌ను కలెక్టర్, రాయచోటి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్లు అందజేశారు. ఇందులో 28 మంది పదవ తరగతి, 20 మంది ఇంటర్మీడియెట్ విద్యార్థులకు నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. పదిలో టాపర్లకు రూ.50 వేలు. రెండో స్థానం సాధించిన వారికి రూ.30 వేలు, మూడో స్థానం సాధించిన విద్యార్థులకు రూ.15వేలు, ఇంటర్‌లో నాలుగు గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించిన ఒక్కొక్కరికి రూ. 50వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో డిఇఒ పురుషోత్తం, డివైఇఒ కృష్ణయ్య నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అప్పలం మున్సిపల్ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత పాఠశాల హెచ్‌ఎంలు, కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

వర్గీకరణే అంతిమ లక్ష్యం : ఎంఆర్‌పిఎస్

సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణమాదిగ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్య, ఉద్యోగ అవకాశాలు పొందాలన్నా, రాజకీయ రంగంలో రాణించాలన్నా ఎస్సీ వర్గీకరణ అవసరమని, వర్గీకరణకు తోడ్పడే అన్ని శక్తులను ఏకం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించడమే అంతిమ లక్ష్యమని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలియజేశారు. సోమవారం పట్టణంలోని జిఎంసి కళ్యాణమండపంలో కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల మాదిగల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1997 జూలై 7న వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించి నేటికి 29 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఇందుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్ వంటి అనుబంధ సంఘాలు వేదికగా నిలిచాయని అన్నారు. మాదిగలు ఇతర పార్టీల అగ్రకులాల నాయకుల వద్ద గులాంగిరి మాని జాతి భవిష్యత్తును నిలిపే వర్గీకరణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర భారతంలో 2020 వరకు వర్గీకరణ లేని కారణంగా 50 సంవత్సరాల పాటు రాజ్యాంగ ఫలాలను ఇతర కులాలు అనుభవించాయని, 2000 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వంలో ఏ బి సి డి వర్గీకరణ పొంది కేవలం 5 ఏళ్లలోనే మాదిగలు 22 వేల ఉద్యోగాలు పొందారని తెలిపారు. వర్గీకరణ లేని 50 సంవత్సరాలలో కేవలం 18 వేల ఉద్యోగాలు మాత్రమే పొందగలిగారని తెలిపారు. వర్గీకరణను రద్దు చేస్తూ 2004లో సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత 19 ఏళ్లుగా మాదిగలు ఎస్సీ వర్గం లోని ఇతర కులాల కంటే అన్ని రంగాలలోనూ అత్యంత దారుణంగా వెనుకబడ్డారని అన్నారు. మాల మహానాడు అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎమ్మెల్సీ పదవి, టిడిపి హయాంలో ఎంపీ, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పదవులు పొందారని చెప్పారు. తాను మాదిగల అభ్యున్నతి కోసం పదవులను తృచ్చ ప్రాయంగా వదిలివేశానని చెప్పారు. జాతిని గెలిపించడానికి జీవితకాలం పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, పలుకుబడి లోనూ మాలలు అధిక సంఖ్యలో ఉంటే మాదిగలు ప్రతి చోటా వెనకబడ్డారని ఆవేదన చెందారు. వర్గీకరణకు కట్టుబడే పార్టీకే మాదిగలు సహకరించాలని, మాదిగల అస్తిత్వం, ఆత్మగౌరవం, ఉనికిని కాపాడుకోవడానికి ఆత్మస్థైర్యంతో అలుపెరగని అవిశ్రాంత పోరాటం చేసి వర్గీకరణ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వెలగచర్ల శివయ్య, వెంబడి రాధాకృష్ణ, చేమూరు వెంకటేష్, మందా శివయ్య, మందా శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాలలోని ఎంఎస్‌పి, ఎంఇఎఫ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న ట్రస్టు చైర్మన్

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ముత్తు ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను కనకదాస ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, విశ్రాంత గ్రూప్ కెప్టెన్ డాక్టర్ కె.పరంధామ గౌడ్ పంపిణీ చేశారు. సోమవారం స్థానిక పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రిన్సిపల్ కవితా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సంస్థ అడ్మినిస్ట్రేటర్ జివిఎస్ బాబు, ట్రస్ట్ ప్రతినిధి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బాగ్స్ పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో విద్యాభివృద్ధితోపాటు, చదువుకున్న విద్యార్థులు ఉపాధి, ఉద్యోగ రంగాలలో రాణించేందుకు నైపుణ్యాన్ని పెంపొందించేలా నైపుణ్య శిక్షణ ఇవ్వడమే తమ జీవిత ఆశయమన్నారు. అనంతరం జివిఎస్ బాబు మాట్లాడుతూ కనకదాస ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశ్రాంత ఉద్యోగి డాక్టర్ పరంధామ గౌడ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముత్తు స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ వితరణ చేయటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆనందన్,కృష్ణ చరణ్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని తట్టివారిపల్లి గ్రామ సచివాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి, సంక్షేమ పథకాలను వారికి నేరుగా అందజేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగ్మోహన్ రెడ్డి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన నియమించడంతో దేశంలోనే సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో అన్ని సచివాలయ భవనాల నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయన్నారు. సచివాలయాల ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తున్నారని చెప్పారు. అనంతరం తట్టివారిపల్లి సర్పంచ్ సిద్దల దీపా వేమారెడ్డి మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషాల సహకారంతో పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నూతన సచివాలయ భవనం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే విచ్చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శారదమ్మ, ఎంపీపీ రెడ్డెమ్మ చంద్ర, వైసిపి నాయకులు సిద్ధల వేమారెడ్డి, వెలుగు చంద్ర, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్ సేవలు

ప్రజాశక్తి - రాయచోటి

సచివాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభమయ్యాయిని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. సంబేపల్లి మండలం, నారాయణ రెడ్డిపల్లె గ్రామ సచివాలయంలో మొట్ట మొదటిసారిగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో కలెక్టర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. గ్రామానికి చెందిన 21 సెంట్లు భూమి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించారు. అనంతరం జక్రియ భాష నుంచి రిజిస్ట్రేషన్ చేయించుకున్న జాఫర్ అలీ ఖాన్‌కు రిజిస్ట్రేషన్ పత్రాలను కలెక్టర్ అందజేశారు. అందులో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సంబంధించిన కరపత్రాలను కలెక్టర్ గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ఇంటి ముంగిటకే పాలనా వ్యవస్థను తీసుకొచ్చిన ప్రభుత్వం, తాజాగా రిజిస్ట్రేషన్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేని విధంగా, మన రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన ఈ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సచివాలయాల్లో అన్ని రకాల దస్తావేజులు, వ్యవసాయ భూములు, వీలునామాలు, దత్తత మొదలైన రిజిస్ట్రేషన్లను చేసుకోవచ్చునని సూచించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, తహశీల్దార్ మహేశ్వరి బాయి, నారాయణరెడ్డిపల్లి సచివాలయ పంచాయతీ కార్యదర్శి, సబ్ రిజిస్ట్రార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న తెలుగు యువత నాయకులు

ఎపిని క్రైం క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశారు : టిడిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అధికార వైసిపిప్రభుత్వం ఎపిని క్రైం క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశారని తెలుగు యువత మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఆయన తెలుగు యువత నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల అరుణ్ తేజ మాట్లాడుతూ తన అక్కను కాపాడుకునేందుకు ప్రయత్నించిన బాలుడు అమరనాథ్ గౌడ్‌ను వైసిపి గ్యాంగ్ పాము వెంకటేశ్వర రెడ్డి గంజాయి మత్తులో అత్యంత దారుణంగా హతమార్చడం దారుణమన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాళ్యానికి చెందిన వైసిపి కార్యకర్త వెంకటేశ్వరరెడ్డి పదవ తరగతి చదువుతున్న అమరనాథ్‌ని అత్యంత దారుణంగా కొట్టి తగులబెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వరరెడ్డిని నిలదీయడమే బాలుడు చేసిన పాపమా అని ప్రశ్నించారు. ఇటువంటి దారుణాలు పాత బీహార్‌లోనూ జరిగి ఉండవన్నారు అమరనాథ్ మృతికి కారణమైన వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు సుదర్శన్, తంబళ్లపల్లి నియోజకర్గం అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ బావాజాన్, ప్రణయ్, గోవర్ధన్ రెడ్డి, శివ కృష్ణ, రఘు, మనోహర్, అనిల్, శీన, రాఘవ పాల్గొన్నారు.

మా బిడ్డపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తమ బిడ్డపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడి తలిదండ్రులు వెంకటరమణ, అంజలి అధికారులను వేడుకుంటున్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ కుమారుడు ఆదిరామూర్తిని ప్రవీణ్ అనే వ్యక్తి బర్త్ డే పార్టీ చేసుకుందామని రెండు రోజుల కిందట సిటిఎం వద్దకు తీసుకెళ్లాడని తెలిపారు. బర్త్ డే పార్టీ లో వీరి మధ్య ఏమిజరిగిందో తెలియదని, తమ బిడ్డఆదిరామూర్తి పై కొందరు ఆయుధాలతో అమానుషంగా దాడి చేశామని వాపోయారు. ఈ విషయాన్ని తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. తమకు న్యాయం చేసి తమ బిడ్డపై దాడీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మున్సిపల్ 'స్పందన'కు ఏడు ఫిర్యాదులు

మదనపల్లె అర్బన్ : స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి మొత్తం ఏడు ఫిర్యాదులొచ్చినట్లు కమిషనర్ ప్రమీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా బుగ్గ కాలువగడ్డి ఎక్కువగా ఉందని, వాటిని తొలగించాలని, రెడ్డీస్ కాలనీలో ప్రతి ఇంటి ముందు స్పీడ్ బ్రేకర్ ఎక్కువగా వేయడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు కల్గడం వంటి సమస్యలపై ఫిర్యాదులొచ్చాయన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘంలోని అన్ని శాఖాధిపతులు పాల్గొన్నారు.

ఎన్‌సిడిసిడి సర్వేలో ప్రగతి సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

కుష్టు అవగాహన కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

జిల్లాలో జరుగుతున్న ఎన్‌సిడిసిడి సర్వేలో భాగంగా వచ్చే వారంలోగా 84 శాతం ప్రగతిని సాధించాలని కలెక్టర్ గిరీష పి. ఎస్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ మిని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి ఎన్‌సిడిసిడి సర్వే, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, ఇతర అంశాలలో సాధించిన ప్రగతిపై వైద్యాధికారులతో జూమ్ విసి ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేను పటిష్టంగా చేయాలన్నారు. కాలపరిమితిలోపు నిర్దేశించిన లక్ష్యాలలో వందశాతం ప్రగతి సాధించాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 78.9 శాతం ప్రగతి సాధించారన్నారు. జిల్లాలో ఇంకను 32 పిహెచ్‌సిలు 80 శాతం కంటే తక్కువ ప్రగతిలో ఉన్నాయని, వచ్చే వారానికి 80 శాతం ప్రగతిని తప్పనిసరిగా సాధించాలని చెప్పారు. ప్రగతి సాధించని వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా 80 శాతం కంటే తక్కువ ప్రగతి ఉన్న వాటిలో పిహెచ్‌సిల వారీగా ఎఎన్‌ఎంలు, మెడికల్ ఆఫీసర్లతో వెనుకబడటానికి గల కారణాలపై కలెక్టర్ ఆరా తీశారు. వెనుకబడ్డానికి గల కారణాలు, లోపాలపై మరొకసారి దృష్టి సారించి తగువిధంగా సమీక్షించుకొని లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సర్వేపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేస్తున్నారని చెప్పారు. హెల్త్ ఐడిలను జనరేట్ చేసే అంశంలో ప్రతి ఎఎన్‌ఎం వారీగా మెడికల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎఎన్‌ఎం, జిఎన్‌ఎం లేనిచోట పెండింగ్ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని అక్కడ ఎంఎల్‌హెచ్‌పి, ఆశా లకు ఇన్‌ఛార్జి ఇచ్చి ప్రగతి సాధించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలలో భాగంగా మధుమేహం, రక్తపోటు, ఉన్నవారికి పరీక్షలు చేసి చికిత్స అందించడంలో 20 పిహెచ్‌సిలు 60 శాతం కంటే తక్కువ ప్రగతిలో ఉన్నాయని చెపా్ప్రు. ఆంటీనేటల్ చెకప్స్, రక్తహీనత కలిగిన గర్భిణులు, బాలింతలు, తీవ్ర రక్తహీనత కలిగిన వారిని గుర్తించి వారికి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు ఇవ్వాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి సూచనలు జారీ చేశారు. జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈనెల 26 నుంచి జూలై 16 వరకు కుష్టు వ్యాధిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని లెప్రసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలపై ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ, వైద్యాధికారులు, లెప్రసీ అధికారులు, వైద్యులు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో మెరిసిన విద్యా కుసుమాలు

పుష్పకుమార్‌రెడ్డికి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి-రాయచోటి / మదనపల్లె అర్బన్

ఇటీవల విడుదలైన జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలోని రామాపురం మండలం వసంతవాండ్లపల్లెకు చెందిన కొండా సురేంద్రారెడ్డి, కొండా కవిత కుమారుడు పుష్పకుమార్‌రెడ్డి జెసిసి ఫలితాలలో 18 ర్యాంకు, మెయిన్స్ ఫలితాలలో 495 వ ర్యాంకు సాధించి అందరిని అబ్బురపరిచాడు. చిన్నతనం నుంచి చదువులో చురుగ్గా ఉండే అతను 10 తరగతి వరకు గుడివాడలోని విశ్వభారతి స్కూల్లో విద్యనభ్యసించాడు. ప్రస్తుతం హైదరాబాదులోని మాదాపూర్ నారాయణ విద్యాసంస్థల్లో ఇంటర్ పూర్తి చేసి జెఇఇ మెయిన్స్,అడ్వాన్స్ పరీక్షలకు హాజరయ్యాడు. ఇటీవల విడుదలైన ఫలితాలలో ఆల్ ఇండియా స్థాయిలో రికార్డు సృష్టించాడు. ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల తల్లిదండ్రులతో పాటు బంధువులు,స్నేహితులు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

ముంబై ఐఐటిలో కంప్యూటర్ సైన్స్ చదువాలన్నదే లక్ష్యం

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి)లో ర్యాంకు సాధించి ముంబై ఐఐటిలో కంప్యూటర్ చేయాలన్నదే జీవిత లక్ష్యం అని అడ్వాన్స్ ఫలితాలలో 18వ ర్యాంకు సాధించిన పుష్ప కుమార్ రెడ్డి అన్నారు. తనకు చదవంటే చాలా ఇష్టమని, తల్లిదండ్రులప్రోత్సాహంతో, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సహకారంతో అటు జెఇఇ మెయిన్స్ లోనూ ఇటు అడ్వాన్స్ ఫలితాలలో ర్యాంకులు సాధించానని తెలిపారు. ముంబై ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి తల్లిదండ్రులను బాగా చూసుకోవడమేగాక దేశానికి ఉపయోగపడే సేవ చేయాలన్నదే జీవిత లక్ష్యం అన్నారు.

'శ్రీవెంకటరెడ్డి సిద్దార్థ' విద్యార్థికి ఆలిండియా ర్యాంక్

మదనపల్లె అర్బన్ : ఇటీవల విడుదలైన జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మదనపల్లి పట్టణం ప్రశాంత్ నగర్‌లోని శ్రీవెంకటరెడ్డి సిద్దార్థ జూనియర్ కళాశాల విద్యార్థి ఎ.రుషికేష్ రెడ్డి జాతీయస్థాయిలో 2913 ర్యాంకు కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఇ.వెంకటరెడ్డి, డైరెక్టర్ ఇ.హేమంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మదనపల్లి చరిత్రలోనే జెఇఇలో 2913 ర్యాంకు రావడం ఇదే ప్రథమన్నారు. ఇంత గొప్ప ర్యాంకును తమ కళాశాల విద్యార్థి పొందడం గర్వకారణమన్నారు. ప్రతి ఏడాదీ తమ కళాశాల విద్యార్థులు జెఇఇలో ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించడానికి కృషి చేస్తామన్నారు. **ఇపిసెట్‌లో దివ్య స్వరూపకు 5189 ర్యాంకు :** ప్రభుత్వం విడుదల చేసిన ఇఏపి సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థిని దివ్య స్వరూప రాష్ట్రస్థాయిలో 5189 సాధించిందన్నారు. విద్యార్థినితోపాటు మరి కొంతమంది విద్యార్థులకు మంచి ర్యాంకులు వచ్చాయన్నారు. అనంతరం విద్యార్థి ఏ.రుషికేష్ రెడ్డి, విద్యార్థిని దివ్య స్వరూపలకు మిఠాయిలు తినిపించి ప్రత్యేకంగా అభినందించారు. ఇందుకు సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యార్థిని అభినందిస్తున్న కరెస్పాండెంట్

గృహ నిర్మాణాలపై సమీక్షిస్తున్న హౌసింగ్ ఇఇ వెంకటదాస్

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

జగనన్న పక్కాగృహ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకట దాస్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో డిఇఇ రామస్వామిరెడ్డి, ఎంపిడిఒ శేషగిరిరావుతో కలిసి హౌసింగ్ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గృహ నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు పక్కాగృహాన్ని అందించాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. ప్రస్తుతం మండలంలో రెండు వేలకు పైగా జగనన్న పక్కా గృహాలను మంజూరు చేశామని తెలిపారు. ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తి చేసిన గృహాలు తక్కువ సంఖ్యలో ఉన్నాయని, వీలైనంత త్వరగా పక్కా గృహ నిర్మాణాల ను పూర్తిచేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం సిమెంటు, ఇనుము, ఇతర గృహ నిర్మాణ వస్తువులను తక్కువ ధరకే అందిస్తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ ఆశయాన్ని వారికి వివరించాలని, నిర్మాణాలను వేగంగా పూర్తిచేసేలా ప్రోత్సహించాలని అన్నారు. కొద్దిమంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇది ఇలాగే కొనసాగితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఇ అమర్నాథ్, హౌసింగ్ సిబ్బంది అనూష, రవికుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-పుల్లంపేట

నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహాజన రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి తాళ్లపాక సుబ్రమణ్యం పేర్కొన్నారు. చిట్వేలి మండల పరిధిలోని దొగల పాడు గ్రామం, మారేమారిపురం, మైలపల్లి, పుల్లంపేట మండలంలోని కొండంపల్లి గ్రామంలో పర్యటించి ఆ గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. విద్య, వైద్య, ఉపాధి రంగంలో సామాజికంగా అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిచే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో లేబాక మస్తానయ్య, రాష్ట్ర యువజన అధ్యక్షులు పోలేపల్లి హేమంత్ కుమార్, జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, రైల్వేకోడూరు మండల అధ్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రాగిపాటి పెంచలయ్య, పుల్లంపేట మండల ప్రధాన కార్యదర్శి పోలేపల్లి పెంచలయ్య,మహాజన రాష్ట్ర సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన 'నల్లారి'

ప్రజాశక్తి-కలికిరి

కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్‌రెడ్డివారి ప్రతాప్ కుమార్‌రెడ్డి కుటుంబాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం ప్రతాప్ కుమార్ రెడ్డి తండ్రి రెడ్డివారి ద్వారకానాథ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే కలికిరి, రెడ్డివారిపల్లిలోని వారి ఇంటికి వెళ్లి ద్వారకనాథ్‌రెడ్డి భౌతికకాయానికి ఘన నివాళులర్పించి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెడ్డివారి కుటుంబంలో ఉన్నట్లుండి వచ్చిన కోల్పోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చంద్రకుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు రెడ్డి, సతీష్ రెడ్డి, ఎర్రం రెడ్డి, అగస్త్యేశ్వర్ శ్రీనివాస్ వర్మ, మల్ రెడ్డి, వెంకటరెడ్డి మధురెడ్డి, ప్రేమానంద్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్త మృతికి నివాళి

రామాపురం : ఈనెల 19 న మండలం లోని నల్లగుట్టపల్లె గ్రామ కస్పకు చెందిన వైసిపి నాయకుడు వడేర కార్పొరేషన్ డైరెక్టర్ తిరుపతి ఆంజనేయులు తండ్రి తిరుపతి వెంకటరమణ ఆదివారం రోడ్డు ప్రమాదం లో గాయపడి తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతు మృతి చెందారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వారి స్వగ్రామానికి చేరుకొని పార్థివదేహం సందర్శించి పూల మాల వేసి నివాళలు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారితో పాటు వైస్సార్సీపీ నాయకులు మాజీ ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రపు విశ్వనాథ్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, చిన్న రెడ్డి, మాజీ ఎంపిటిసి శివశంకర్, శ్రీను, చెన్నారెడ్డి, ఆదినారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బిసి నాయకులు యానాదయ్య మృతి

నందలూరు : మండల పరిధిలోని టిటి.పురం గ్రామానికి చెందిన వైసిపి బిసి నాయకులు, బయనబోయిన యానాదయ్య మృతి పార్టీకి తీరని లోటని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యానాదయ్య భౌతికకాయాన్ని మాజీ ఎంపిపి బి.లక్ష్మీ నరసయ్య, జడ్‌పిటిసి సుబ్బారెడ్డి, లేబాక సర్పంచ్ అన్నం నాగేంద్ర, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, ఉప సర్పంచ్ వెంకటసుబ్బయ్య నివాళులర్పించారు. యానాదయ్య భార్య టివిపురం సర్పంచ్‌గా పనిచేస్తున్నారు.

శ్రీకృష్ణ గీతామందిరంలో కుంకుమార్చన

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీకృష్ణ గీతా మందిరంలో సోమవారం ఆలయధర్మకర్త గెలివి నాగరత్నం శెట్టి ఆధ్వర్యంలో ఆలయ పూజారి అమ్మవారికి కుంకుమార్చన నిర్వ హించారు. ఉభయదారులుగా గెలివి మల్లికార్జునశెట్టి, నిర్మల దంపతులు వ్యవహ రించారు. కుంకుమార్చన కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకు మార్చన నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణపేరిట పంచా మృతాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సత్సంగ సభ్యులు నాయని పల్లి జయున్న ఆషాడ మాసం శుద్ధ పాడ్యమి, గో మహాలక్ష్మి ప్రాశస్త్యం గురించి సత్సంగ ప్రవచనాలు వినిపించారు. కుంకుమార్చనకు విచ్చేసిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

మంద కృష్ణ మాదిగకు సన్మానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మందకృష్ణను సన్మానిస్తున్న ఎల్లటూరు శ్రీనివాసరాజు

పట్టణంలోని జెఎంజి కళ్యాణమంటపంలో జరుగుతున్న మాదిగల ఆత్మీయ సమావేశానికి పాల్గొనేందుకు విచ్చేసిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను ఎల్లటూరు శ్రీనివాసరాజు కలిసి పూల మాల, దుశ్శాలువాతో సత్క రించారు. కార్యక్రమంలో యల్లటూరు శివరామరాజు ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ప్రజాశక్తి-చిట్వేలి

మృతి చెందిన గేదె

మండల పరిధిలోని మైలపల్లి గ్రామ సమీపంలో సోమవారం విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన ఈతమాపురం సాధని గేదెను మేత కోసం గ్రామ సమీపంలోని గల బీడు భూముల్లోకి తోలుకొని వెళ్లారు. మధ్యాహ్న సమయంలో విద్యుత్ స్తంభానికి ఉన్న స్టే ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా కావడంతో అటుగా వెళ్లిన గేదె విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు యజమానురాలు సాధని తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక లైన్‌మెన్ లక్ష్మణరావు, ఏఈ భుజంగరావు, పశు వైద్యాధికారి భువనేశ్వరి, గోపాలమిత్ర శివప్రసాద్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన పశువుకు పోస్టుమార్టం నిర్వహించారు. అక్క రూపాయలు విలువ చేసే గేదె మృతి చెందడంతో జీవనాధారం కోల్పోయామని గేదె యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఇన్‌ఛార్జి సిడిపిఒకు వినతి పత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, తమ సమస్యలు వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, చిట్వేల్ రవికుమార్‌లు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, రవికుమార్ మాట్లాడుతూ కూరగాయల బిల్లులకు కమిషన్ ఇవ్వాలని ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది అంగన్వాడీలపై ఒత్తిడి చేస్తున్నారని, ఇలాంటి చర్యలకు పూనుకోకుండా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రేషన్ కార్డు రద్దుచేసి సంక్షేమ పథకాలకు దూరం చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింపజేయాలని కోరారు. కొత్తగా నియమితులైన హెల్పర్లకు గత ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, వెంటనే వారికి జీతాలు మంజూరు చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, కూరగాయల బిల్లులు, సిబి బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇన్‌ఛార్జి సిడిపిఒ సరళదేవికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఎ.శ్రీలక్ష్మి, ఎం.ఈశ్వరమ్మ, కార్యకర్తలు ఎం.విజయమ్మ, పి.వి.శివరంజని, అన్నపూర్ణమ్మ, ఉమ, శిరీష, ఇంద్రావతి, మమత, నాగమణి, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు

కెవిపల్లి : విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

జగనన్న ఆణిముత్యాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక నగదు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీ విద్యార్థులకు అందించారు. సోమవారం స్థానిక జడ్‌పి హైస్కూల్లో జగనన్న ఆణిముత్యాలుగా ఎంపికైన విద్యార్థులు, తల్లిదండ్రులతో, పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. 2022-23 విద్యా సంవత్సరానికి నిర్వహించిన పది పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల నుండి ఉత్తమ మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన నలుగురు విద్యార్థులను జగనన్న ఆణిముత్యాల పేరుతో ఎంపిక చేశామన్నారు. వీరిలో 570 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన సి.నిహారిక, పి.ప్రతిభ లకు రూ.3వేలు, 569 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన డి.శేషాద్రి కి రూ.2 వేలు, 549 మార్కులతో మూడవ స్థానంలో నిలిచిన ఏ.చరణ్ తేజ లకు రూ.1000 లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సాహక నగదుగా అందించినట్లు తెలిపారు.జడ్‌పి హైస్కూల్ (తెలుగు) పదవ తరగతి బోధన ఉపాధ్యాయులు పాఠశాల ద్వారా ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులై, జగనన్న ఆణిముత్యాలుగా గుర్తించబడిన విద్యార్థులకు తమ వంతు సహాయంగా సొంత నగదును ప్రోత్సాహక నగదుగా అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట గోపాల్, భద్రయ్య, వాణి, లలిత, లీలావతమ్మ, రెడ్డమ్మ, వసంత లక్ష్మి, కృష్ణవేణి, మంజుల, జయశ్రీ, రేణుక, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు ఉమామహేశ్వరి, రెడ్డి సుప్రజా, విద్యార్థుల తల్లిదండ్రులు ఈశ్వరయ్య, రమణ మూర్తి, రవీంద్ర, చెన్న కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. **కంభంవారిపల్లి :** జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ప్రతిభావంతులైన ఇంట ర్మీడియట్ విద్యార్థులను రాయచోటిలోని లయాగార్డెన్స్ ఫంక్షన్ హాల్లో సత్కరించారు. గ్యారంపల్లి ఎపిఆర్‌జెసిలో చదువు తున్న ఇద్దరు విద్యార్థులకు జిల్లా ప్రథమ స్థాయి అవార్డులు లభించాయని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు తెలిపారు. బైపిసిలో వి.గుణశేఖర్, ఎంఇసిలో పి.ముకేశ్ కుమార్‌లకు కలెక్టర్ గిరీష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి విద్యార్థులకు రూ.50 వేలు చెక్కు, మెడల్, షీల్డ్, ప్రశంస పత్రాలను అందించారు. **లక్కిరెడ్డిపల్లి :** జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా రాయచోటిలోని కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీష, డిఇఒ శ్రీరాం పురుషోత్తం చేతుల మీదుగా నియోజకవర్గం స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిన ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని సాయి సుజితకు రూ.5వేలు నగదు మెడల్, ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. విద్యార్థి తండ్రిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఒ వరలక్ష్మి, ఎడి ప్రసాద్‌బాబు, ప్రిన్సిపల్ శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళినాయక్, పీడీ సోమశేఖర్ పాల్గొన్నారు. **పుల్లంపేట :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలో అత్యుత్తమ మార్కులు సాధించిన లక్ష్మి అక్షయ, వైభవి, లక్ష్మి, బ్రాహ్మిని విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన నగదు ప్రోత్సాహకాన్ని, మెడల్స్‌ను, ప్రశంస పత్రాన్ని ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి, తహశీల్దార్ నరసింహకుమార్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీలా శ్రీహరి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంగళగిరి సమావేశంలో పాల్గొన్న ఫర్వీన్‌తాజ్

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్‌తాజ్ పేర్కొన్నారు. టిడిపి మొదటి మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారంటీ పై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలనే ఉద్దేశ్యంతో మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో సోమ వారం పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నియోజకవర్గాలను జోన్‌లుగా విభజించి బస్సు యాత్ర ద్వారా ప్రజలతో మమేకమై పార్టీని పటిష్ట పరుస్తూ మహాశక్తి, యువగళం, అన్నదాత, ప్రతిఇంటికి త్రాగునీటి కూళాయి, పేదరికం లేని సమాజం వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా పనిచేయాలని చంద్రబాబు సూచించారని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దిశానిర్దేశం చేశారని చెప్పారు.

యోగాతో మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి-కలికిరి

యోగాతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని డాక్టర్ విజయ్ చంద్రిక తెలిపారు. స్థానిక ఎస్‌డబ్ల్యుఆర్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల కలికిరిలో సోమవారం ఆయుష్ శాఖవారి ఆధ్వర్యంలో తొమ్మిదవ అంతర్జాతీయ యోగా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగాపై అవగాహన సదస్సును నిర్వహించారు. యోగాసనాలు, ధ్యానం, శ్వాస మీద ధ్యాస నిలిపినట్లయితే మనిషి జ్ఞానపక శక్తి పెరుగుతుందని, మానసిక ఒత్తిడిని అధిగమించ వచ్చని ఆమె తెలిపారు. యోగా మాస్టర్‌లు లత, రమేష్‌లు విద్యార్థుల యోగాసనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.ఎల్. అంజలీదేవి, వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ ఎస్.గులాబ్‌జాన్, ఎం.మాధవి, టి.లిఖిత, జి.మాధవి, పి.హాజిరా, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆరవపల్లె జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో అభివృద్ధి పనులకు, నందలూరు వాసి మహారాష్ట్ర ఐపిఎస్ బచ్చు ధీరజ్‌కుమార్‌చే రాజకీయ పార్టీలకు అతీతంగా సోమవారం భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకెపిఎస్ అధ్యక్షులు పోతురాజు మస్తానయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో వాహనాలు మైదానంలోకి వెళ్లకుండా కాంపౌండ్ వాల్, స్టేజి తదితరుల పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సబ్ సెంటర్ కోచర్స్ సయ్యద్ గయాస్, ఫిరోజ్ ఖాన్ లోడి, ట్రైనర్ శివకోటి, పిచ్ క్యూరేటర్ హరికృష్ణ, సబ్ సెంటర్ క్రీడాకారులు, గ్రౌండ్ యూత్ సభ్యులు పల్లె గ్రీస్మంత్ రెడ్డి, మమ్ముడిశెట్టి సుధాకర్, పుత్త శంకర్, సుబ్బరాయుడు, హ్యూమన్‌రైట్స్ మైనార్టీ అధ్యక్షులు జుల్ఫికర్,విజయుడు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పెద్దమండ్యం

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ శ్రీధర్‌రావు తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రము పై మంగళవారం స్థానిక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 23 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న కార్యక్రమాన్ని ప్రణాళికా బద్ధంగా విజయవంతం చేయాలన్నారు. వాలంటీర్లు, గృహసారధులు, ప్రతి ఇంటికివెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

వైసిపి ప్రభుత్వంలో రక్షణ కరువు

ప్రజాశక్తి-ములకలచెరువు

వైసిపి పాలనలో రాష్ట్రంలో దళిత, గిరిజన, బలహీన వర్గాలకు, మైనార్టీ మహిళకే కాకుండా పిల్లలకు కూడా రక్షణ లేదని టిడిపి బిసి సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, రాజోలులో వైకాపా గంజాయి అల్లరిమూకలు అమర్నాథ్ అనే బాలుడిని సజీవదహనం చేయడం దారుణం అన్నారు అమర్నాథ్ హత్య వెనుక ఉన్న హంతకులను వెంటనే శిక్షించాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో హత్యలు లేని రాష్ట్రంగా ఉండేదన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పశుబీమాపై అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

గుట్టపాళెం పంచాయతి ఆచార్ల గొల్లపల్లె గ్రామంలో వైఎస్ఆర్ పశుబీమా పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మదనపల్లె డివిజన్ ఉప సంచాలకులు, పశు సంవర్ధక శాఖ డాక్టర్ వి. కోటేశ్వరరావు పాల్గొన్నారు. నలభై మంది పాడి రైతులు, గొర్రెల పెంప కందార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పశు నష్ట పరిహార పథకం స్థానంలో జూన్ నెల 2023 సంవత్సరం నుంచి వైఎస్ఆర్ పశుబీమా పథకం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ పథకం కింద రైతులు పశువులు, జీవాలకు భీమా చెసుకో వచ్చునని తెలిపారు.. ఇందులో రైతులు చెల్లించే ప్రీమియంలో బిపిఎల్ కుటుంబాలకు 80 శాతం రాయితీ, బిపిఎల్ కుటుంబాలకు 50 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. కె. వెంకటముని నాయుడు, పశు వైద్యులు గిరినాథ్‌రెడ్డి, జెవిఒ ఆనంద, పశు సంవర్ధక సహాయకులు వాసుదే వరెడ్డి, కృష్ణవేణి, సంగీత, పవన్ కుమార్, చంద్రబాబు, రజనమ్మ పాల్గొన్నారు.

ఎంఇఒగా భీమేశ్వరఆచారి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల నూతన విద్యాశాఖ అధికారిగా భీమేశ్వర ఆచారి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ములకలచెరువు మండలం, చౌడసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించడం జరిగిందని, పదో న్నతిపై అక్కడి నుంచి ఎంఇఒగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధనకు నిర్విరామ కృషి చేస్తానని, విద్యాశాఖ అధికారుల సహాయకారాలతో మండలంలో విద్యావ్యవస్థను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. నూతన ఎంఇఒగా బాధ్యతలు చేపట్టిన భీమేశ్వర ఆచారికి మండలంలోని వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

రెండవ ఎంఇఒగా నాగసుబ్బరాయుడు

తంబళ్లపల్లి : మండలంలో ఎఇఒ-2గా నాగసుబ్బరాయుడు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన కన్య మడుగు ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ ఉద్యోగ ఉన్నతిపై రెండవ ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించారు. మండలంలో విద్యాభివృద్ధితో పాటు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని స్పష్టం చేశారు.

పీలేరు ఎంఇఒలుగా బాధ్యతలు చేపట్టిన రెడ్డిబాషా, పద్మావతి

పీలేరు : మండల విద్యాశాఖ అధికారులుగా పి.రెడ్డిబాషా పద్మావతి బాధ్యతలు చేపట్టారు. కె.విపల్లి ఎంఇఒగా పని చేస్తున్న పి.రెడ్డిబాషా పీలేరు మండల విద్యాశాఖ అధికారిగా సోమవారం పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంఇఒగా పనిచేస్తున్న బాలాజీనాయక్ రాయచోటికి బదిలీ అయ్యారు. అదేవిధంగా స్థానిక కోటపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా పనిచేస్తున్న పద్మావతి పీలేరు ఎంఇఒ-2 గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పాఠశాలలు, విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-ములకలచెరువు

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ గాయత్రి

ములకలచెరువు మండల పరిధిలోని రౌడీ షీటర్లకు సోమ వారం ఎస్ఐ ఎస్.గాయత్రి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులతో శాంతి యుతంగా జీవించాలని తెలిపారు. మంచి నడవడికతో మెలిగితే రౌడీషీటర్ల తొలగించడానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఎస్ఐ స్పష్టం చేశారు.

రాయచోటి : రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

ఘనంగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-రాయచోటి

రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్.అల్లాబకాష్(సిఎల్‌పి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బంగ్లా దగ్గర కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధాని మంత్రిని చేయాలని యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఎండి గౌస్, షేక్ అజీమ్ తుల్లా, మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి ఖదీర్, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, ఆర్‌టిఐ చైర్మన్ అమీంబాషా, కిసాన్ సెల్ అధ్యక్షులు, చెన్నక్రిష్ణ, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మంజునాథ, యువజన నాయకుడు ఖాదర్‌వలి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వై.వి.రమణమ్మ, మహబూబ్ జాన్, లత, రామాపురం మండల అధ్యక్షులు మోరంరెడ్డి మైసూరారెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు గుత్తిమారి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ కమ్మంపాటి నరేష్ పాల్గొన్నారు. **పుల్లంపేట :** రైల్వే కోడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి గోసాలదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్‌సిసెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ 54 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, రైల్వే కోడూరు మహిళా నాయకురాలు కళావతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపెంచలయ్య, యువనాయకుడు తారక్, ఈశ్వరయ్య, వెంకటయ్య, సిగమాల రమేష్ పాల్గొన్నారు.**మదనపల్లెఅర్బన్ :** పట్టణంలోని, సాయి రాఘవేంద్ర నగరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మీనా కుమారి, మహబూబ్‌పీర్, మహమ్మద్, ఖాదర్‌బాషా, రాజశేఖర్, అభిషేక్‌రెడ్డి, ఖాసీం, ఆదికేశవరెడ్డి, అల్లాబక్షు ప్రసాద్, మనోహర్‌లు పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

దాతలు అమ్మవారికి అలంకరించిన వెండి కిరీటం

తవళం గ్రామంలోని శ్రీ యోగ నేలమల్లేశ్వరస్వామి దేవాల యంలోని పార్వతీదేవి అమ్మవారికి వెండి కిరీటాన్ని దాతలు బహుకరించినట్లు ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కురబలకోట మండలం అంగళ్లకు చెందిన టమోటో మండి వ్యాపారి పి.ఎన్.కృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారని అన్నారు. అనంతరం 75 కేజీల వెండి కిరీటాన్ని అమ్మవారికి బహకరించినట్లు తెలిపారు. దాతల కోర్కెలు నెరవేరడంతో కిరీటాన్ని అందించి మొక్కును చెల్లించుకున్నట్లు వివరించారు. దేవస్థానం పవిత్రమైనదని, భక్తులు ఇక్కడ కోరిన కోరికలను శివపార్వతులు తప్పక తీరుస్తారనే నమ్మకం భక్తుల్లో ఉందని తెలిపారు.

అక్రమ కట్టడాలను ఆపండి : జెసి

ప్రజాశక్తి-పీలేరు

నిర్మాణాలను పరిశీలిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

పీలేరు శ్రీకృష్ణ దేవరాయులు నూనె విత్తుల కర్మాగారం ప్రభుత్వ స్థలంలో పరిమితికి మించి చేపట్టిన అక్రమ ఇళ్ల నిర్మాణాలను ఆపాలని జిల్లా సంయుక్త పరిపాలన అధికారి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తహశీల్దారు కె. ధనుంజయులును ఆదేశించారు. సోమవారం సాయంత్రం జెసి నూనె విత్తుల కర్మాగారం ఆవరణంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. నూనెవిత్తుల కర్మాగారం ఆవరణంలో అధికార పార్టీ నాయకుల అండదండలతో భూ కబ్జాలకు పాల్పడుతున్నారంటూ టిడిపి జాతీయ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యకర్తలతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేసి ఆరోపించారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ నూనెవిత్తుల కర్మాగారం ఆవరణంలోని గూడరేవుపల్లి గ్రామ సర్వే నెంబర్ 198లో ఇళ్ల నిర్మాణాలను స్థానిక రెవెన్యూ అధికారులతో కలసి అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. రెవెన్యూ శాఖ నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తున్నారని తన పరిశీలనలో తేల్చారు. అనంతరం ఆక్రమణదారులు పగలగొట్టిన నూనెవిత్తుల కర్మాగార ప్రహరీని పరిశీలించారు. ఇక్కడ దారి ఏర్పాటుకు అనుమతి ఎవరిచ్చారని అధికారులను ప్రశ్నించారు. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జెసి వెంట స్థానిక రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రశంసా పత్రాలతో వాలంటీర్లు

ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినం దనీ యమని వైసిపి నాయకులు కితా బుని చ్చారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గ్రామ వాలంటీర్ల ఉత్తమ సేవలను గుర్తించి వారికి సొంత నిధులతో దుస్తులు, బహుమతులతు అందించారు. సోమవారం మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో వాలంటీర్లకు సన్మానం, దుస్తుల పంపిణీ కార్యక్రమం అట్ట హాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభు త్వానికి వాలంటీర్లు వారధిలా వ్యవహరిస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో చేరవేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సయ్యద్‌బాషా, సర్పంచ్ నారాయణరెడ్డి, కన్వీనర్ విశ్వనాథరెడ్డి, స్థానిక వైసిపినాయకులు, పంచాయతీ సెక్రటరీ నవీన్, సచి వాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు. వారి ఉత్తమ సేవలు గుర్తించి బహుమతులు అందించిన ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

క్రైం కార్నర్

నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలం లోని ఎన్ఒ.పల్లి గ్రామ పంచాయతీలో సోమవారం నాటుసారా అమ్ముతున్న సమాచారం రావడంతో ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సారా స్వాధీనం చేసుకున్నట్లు పెద్దమండ్యం పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం గుర్రంకొండ-గాలివీడు రోడ్డులో గల ఎన్ఒ.పల్లి క్రాస్ వద్ద నాటుసారా అమ్మేందుకు సిద్ధంగా వున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. పోలీసు సిబ్బందితో కలసి దాడులు చేసి ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి పది బాటిళ్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సిద్దె నాయక్, రాజునాయక్‌లను అరెస్టు చేశామన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు ఎవరైన పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటుసారా తయారు చేసినా, విక్రయించినా తమ దృష్టికి తీసుక రావాలని ప్రజలను కోరారు.

www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 20 జూన్ 2023
5
వైఎస్ఆర్

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

కడప అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణల వల్ల ప్రజానీకంపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయని, దీనికి వ్యతిరేకంగా ఈనెల 20న నగరంలోని సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామమోహన్, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యుత్ రంగంలో పెద్ద ఎత్తున మార్పులు జరుగుతున్నాయని, పేదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెనుభారాలు మోపుతున్నాయని, దీనికి వ్యతిరేకంగా ప్రజానీకం పోరాటాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ స్మార్ట్ మీటర్ల బిగింపు, ప్రతి వ్యవసాయ పంపుసెట్టకు మీటర్ల బిగింపు వల్ల ప్రజానీకం మీద అదనపు భారం పడబోతుందని తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు పాత బస్టాండ్‌లో ఉన్న సిపిఎం కార్యాలయంలో నిర్వహించే వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

చినుకు జాడేది?

చినుకు కోసం రైతాంగం నిరీక్షిస్తోంది. గత నాలుగేళ్లుగా మే చివరి, జూన్ మొదటి వారంలో వరుణుడు పలకరించడం తెలిసిందే. దీంతో తొలకరి చిలకరింపుల మధ్య రైతుల్లో ఉత్సాహం తొణికి సలాడేది. ఈయేడాది ఖరీఫ్ సీజన్ మూడవ వారంలోకి ప్రవేశించినప్పటికీ చినుకుజాడ లేకపోవడంతోపాటు డ్రైస్పెల్ గండం పొంచి ఉన్న నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలోనూ ఆశావహమైన రైతాంగం ఆకాశం వైపు ఎదురుచూపులు చూస్తోంది. నైరుతి రుతుపవనాలు మరో మూడ్రోజులు ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయనే హెచ్చరికల నేపథ్యంలో ఖరీఫ్ సాగు లక్ష్యం పై నీలినీడలు కమ్ముకునే అవకాశాలు ఉన్నాయనే ఆందోళన నెల కొంది.

పొంచి ఉన్న డ్రైస్పెల్ గండం
దుక్కుల కోసం రైతన్నల నిరీక్షణ
ఖరీఫ్ సాగు లక్ష్యంపై నీలినీడలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా వ్యవసాయశాఖ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌తో సిద్ధమైంది. 1.92 లక్షల ఎకరాల్లో సాగు చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది. ఈమేరకు రాష్ట్రప్రభుత్వం తరుపున సబ్సిడీల వివరాలను వెల్లడిం చింది. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల నిల్వలను అందు బాటులో ఉంచుకుంది. ఈమేరకు ఆర్‌బికెలకు తరలింపు పనుల్ని చేపట్టింది. ఇంతలో నైరుతి రుతుపవనాల ఆలస్యమైన వార్తల నేపథ్యంలో రైతులు, వ్యవసాయాధికారుల్లో నిరుత్సాహం నెలకొంది. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ మూడవ వారం నాటికి సుమారు 25 వేల ఎకరాల్లో విత్తనం పడేది. ఈయేడాది వ్యవసాయ బోర్ల కింద రమా రమి ఐదు వేల ఎకరాల్లోనే విత్తనం పడని పరిస్థితి నెలకొనడం ఆం దోళన కలిగిస్తోంది.

1,75,058 ఎకరాల్లో సాగు ప్రణాళిక

ఈయేడాది ఖరీఫ్‌లో 1,75,058 ఎకరాలతో కూడిన సాగు ప్రణాళికను వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. ఈమేరకు జిల్లాలోని 36 మండలాల్లో 1,92,762 ఎకరాల్లో పంటలను సాగు చేయడమే లక్ష్యంగా ముందుకు కదిలింది. ఈమేరకు 8,366 క్వింటాళ్ల మేరకు వివిధ రకాల విత్తనాలకు సబ్సిడీని ప్రకటించింది. దీని ఆధారంగా ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అందుబాటులో ఉంచిం ది. వీటితోపాటు 59,342,89 మెట్రిక్ టన్నులను అందించేలా కస రత్తు చేసింది. రైతుల అవసరాలను బట్టి దశల వారీగా వనరులను సరఫరా చేయడానికి అవరమైన కసరత్తును పూర్తి చేసింది.

డ్రైస్పెల్ గండం తప్పేనా!

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో డ్రైస్పెల్ గండం పొంచి ఉంది. జిల్లావ్యాప్తంగా జూన్ ఒకటి నుంచి చినుకు జాడ కనిపించని నేపథ్యంలో మరో రెండు రోజుల్లో వర్షం పడకపోతే డ్రైస్పెల్ బారిన పడినట్లే అవుతుంది. ఇదిలాఉండగా జిల్లాలో నేడు, రేపు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయనే వార్తల నేపథ్యం ఉత్సాహాన్ని కలిగిస్తోంది. మొక్కుబడిగా వర్షం కురిసినా ఎటువంటి ప్రయోజనం దక్కదనడంలో సందేహం లేదు. రైతుల సాగుకు అవసరమైన రీతిలో పదును నుంచి రెండు పదున్ల వర్షం కురిస్తేనే డ్రైస్పెల్ గండం తప్పినట్లు అవుతుందని చెప్పవచ్చు. లేనిపక్షంలో సాంకేతికంగా డ్రైస్పెల్ తప్పినప్పటికీ డ్రైస్పెల్ పరిస్థితుల కొనసాగి నట్లేననే వాదన వినిపిస్తోంది.

చాపాడు మండలంలో బీడుగా ఉన్న పొలం

సాధారణ విస్తీర్ణంలో సాగు!

ఖరీఫ్ సీజన్‌లో నెలకొన్న అసాధారణ పరిస్థితుల నేపథ్యంలో 1,75,058 ఎకరాల సాధారణ విస్తీర్ణంలో పంటలు సాగయ్యే అవ కాశాలు ఉన్నాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రస్తుత వాతా వరణ పరిస్థితులను గమనిస్తే సందేహమేననే వాదనా వినిపిస్తోంది. సాధారణ పంటల సాగు విస్తీర్ణం నేపథ్యంలో అత్యధికంగా 83,037 ఎకరాల్లో వరి, 53,915 ఎకరాల్లో పత్తి, 5,739 ఎకరాల్లో వేరు శనగ, 14,347 ఎకరాల్లో శనగ, 7,610 ఎకరాల్లో పసుపు, 4,5 42 ఎకరాల్లో మినుము, 3,330 ఎకరాల్లో జొన్న, 2,925 ఎకరాల్లో ప్రొద్దుతిరుగుడు పంటల సాగుకు నోచుకునే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

లక్ష్యాన్ని చేరుకుంటాం

ఖరీఫ్ సీజన్ వరుణుడు ముఖం చాటేసిన నేపథ్యంలో సాగు లక్ష్యంపై ఆశాభావంతోనే ఉన్నాం. ఆలస్యంగానైనా సాగు లక్ష్యాన్ని చేరుకుంటాం. వ్యవసాయబోర్ల కింద పంటల సాగు ఊపందుకుంది. గతేడాది కూడా ఖరీఫ్ సీజన్ చివర్లోనే సాగు లక్ష్యాన్ని అధిగమించిన అనుభవం ఉంది. ఇటువంటి బౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో ఖరీప్ సాగు లక్ష్యాన్ని అందుకునే అవకాశాలు ఉన్నాయనే భావిస్తున్నాం.

-ఎ,నాగేశ్వరరావు, జిల్లా వ్యవాయశాఖ అధికారి, కడప.

దేశాన్ని అమ్మేస్తున్న బిజెపిని సాగనంపాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్

ప్రజాశక్తి- కడప అర్బన్

దేశ భక్తి పేరుతో దేశాన్ని కార్పొరేటు శక్తులకు తాకట్టు పెడుతున్న మోడీ పాలనను సాగనంపాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం. ఏ గఫూర్ తెలిపారు. సోమవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తుందని విమర్శించారు. పబ్లిక్ సెక్టార్, బొగ్గు గనులను అమ్మేసిందని పేర్కొన్నారు. దేశంలో మత్తిక్రీడ... దేశంలో సంపదంతా అన్నట్లు ఉందని బిజెపి వాలకంతో పేర్కొన్నారు. కార్మిక చట్టాలు రద్దు చేస్తుందని తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించలేదని, రైతులకు నల్ల చట్టాలు తెచ్చారని వాపోయారు. రూ.12 లక్షల కోట్లు బ్యాంకులకు సంప ఎగ్గొట్టి వెళ్లారన్నారు. అదాని, అంబాని వంటి వారిని ఏమీ చేస్తున్నారని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ప్రజల పై భారాలు వేసే నంబర్ వన్ ప్రభుత్వం బిజెపినే అని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకం, విరుద్ధంగా నడుస్తున్న సర్కార్ అన్నారు. పార్లమెంటు భవనం ఎలా ప్రారంభించారో అర్థం అవుతుందని తెలిపారు. రాజదండం తెచ్చి రాజరిక, రాచరిక పాలనను మళ్లీ బిజెపి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చేస్తున్నారని విమర్శించారు. గాడ్సే, సావర్కర్ లాంటి వారిని దేశ భక్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. దేశాన్ని కాపాడే కోవాలంటే రాబోయే రోజుల్లో బిజెపిని సాగనంపడమే ఏ కైక మార్గమన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ కళ్యాణ్ అన్నారు. ఎవరు గెలిచినా రాష్ట్రంలో బిజెపికే బహిరంగంగా మద్దతు ఇస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి కూడా కేంద్ర విధానాలను తుచా తప్పకుండా పాటిస్తున్నారన్నారు. ప్రజల పై సంస్కరణల పేరుతో విపరీతంగా భారాలు వేయడాన్ని సిపిఎం ఖండిస్తున్నామని అన్నారు. మోటర్లకు మీటర్లు, స్మార్ట్ మీటర్లు పెట్టాలని చూస్తున్నారని, విద్యుత్ ఛార్జీలను అదనంగా ట్రూ అప్ ఛార్జీల పేరుతో భారాలు వేస్తూ కేంద్ర విధానాలను కింది స్థాయిలో జగన్ మోహన్ రెడ్డి పాటిస్తున్నారన్నారు. కడప ఉక్కు, పోలవరానికి నిధులు, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ, రాష్ట్రానికి హోదా, రాయలసీమకు ప్యాకేజీ ఏ ఒక్కటి కేంద్రం హామీలు అమలు కాలేదని వాపోయారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు రామమోహన్, బి.ఎస్. సుబ్బయ్య, మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్, సత్యం, కుమరు, శ్రీనివాసులు రెడ్డి, దస్తగిరి రెడ్డి, నాయకులు శివకుమార్, రాజేంద్ర, చిన్ని, ఓబులేసు, భైరవ, గోపాల కృష్ణయ్య, దేవిడ్,చంద్ బాషా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్

ముద్రా రుణాలు మంజూరు చేయాలి

కడప అర్బన్ : జిల్లాలో అధిక సంఖ్యలో చేనేత కార్మికులున్నారని, వారికి ఎలాంటి వారికి ఎటువంటి షరతులు లేకుండా ముద్రా రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వీరనారాయణ కోరారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ విజయరామరాజుకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ జిల్లాలో చేనేతలు మగ్గంపై ఆధారపడి జీవిస్తున్నారని, వారి జీవనం దుర్భరంగా తయారైందని పేర్కొన్నారు. నేసిన చీరలకు గిట్టుబాటు, మార్కెట్ లో ధరలు పలకడం లేదని వాపోయారు. ముడి సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చదువుకున్న యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పనులకు వెతుకున్నారని తెలిపారు. వీరందరికీ ఎటువంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత పూచికత్తు కింద రూ. లక్ష ముద్రా రుణాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సుధా

క్లస్టర్ విధానాన్ని ఎత్తివేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని, క్లస్టర్ విధానాన్ని ఎత్తివేయాలని డివైఎఫ్ఐ, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డిమాండ్ చేశారు. సోమవారం వెటర్నరీ అభ్యర్థులతో పశుసంవర్ధక శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కలెక్టరేట్ స్పందనలో డిఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాలలో ఖాళీగా ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, అధిక శాఖ అనుమతి ఇచ్చినప్పటికీ అధికారులు 3 నుంచి 5 రైతు భరోసా కేంద్రాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేశారని తెలిపారు. రైతు భరోసా కేంద్రంలో పోస్టులు మిగులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల రాష్ట్రంలో మూడు సంవత్సరాల నుంచి డైలీ, ఒకేషనల్, డిప్లమా చదివిన అభ్యర్థులు సుమారు 30 వేలకు మందిపైగా నష్టపోతున్నారని చెప్పారు. ఈ క్లస్టర్ విధానం వల్ల వెటర్నరీ అభ్యర్థుల్లో ఆందోళన కలుగుతుందని పేర్కొన్నారు. వెంటనే రైతు భరోసా కేంద్రాలలో క్లస్టర్ విధానం మీద ఇచ్చిన సర్కులర్‌ను తక్షణమే రద్దుచేసి ఖాళీగా ఉన్న 4,765 అనిమల్ హస్బండరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం ఓబులేసు, ఉపాధ్యక్షులు విజయ్, వెటర్నరీ అసిస్టెంట్ నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

సమస్యలు త్వరితగతిన పరిష్కారం

కడప : ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన 'స్పందన' ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జెసి జి.గణేష్ కుమార్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, డ్వామా, డిఆర్‌డిఎ, ఐసిడిఎస్ పీడీలు యదు భూషన్‌రెడ్డి, ఆనంద్ నాయక్, శ్రీలక్ష్మి స్పెషల్ కలెక్టర్ రామ మోహన్ హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి

కడప అర్బన్ : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్‌పి అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

వైవీయూను ఉత్తమ విద్య పరిశోధనా సంస్థగా నిలుపుదాం

ప్రజాశక్తి- కడప అర్బన్

వైవీయూను ఉత్తమ్మ విద్య పరిశోధనా సంస్థగా నిలుపుదామని, భవిష్యత్తు న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడు సాధనకు నేటి నుంచి అంకురార్పణ జరగాలని విసి ఆచార్య చింతా సుధాకర్ ఉద్ఘాటించారు. సోమవారం యోగివేమన విశ్వవిద్యాలయం అధ్యాపకులతో సర్.సి.వి. రామన్ సెమినార్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంఠ విసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మంచి అకడమిక్ రికార్డు, ఉత్తమ పరిశోధన, జిజ్ఞాస కలిగి, విధులపట్ల అంకిత భావం కలిగిన అధ్యాపకులు ఉండడం మన అదృష్టమని చెప్పారు. ఎంత సాంకేతికత వచ్చినా గురువుకు ప్రత్యామ్నాయం కాదని గుర ్తుచేశారు. విజయం అనేది గమ్యం కాదని అది నిరంతర ప్రయాణమని తెలిపారు. కుల సచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పరిపాలనాపరంగా అధ్యా పకులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘు నాథరెడ్డి ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.

జల్లా సుదర్శనరెడ్డిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

కష్టపడి ఎదిగి ఈ స్థాయికి వచ్చా

ప్రజాశక్తి - కడప

ఓ పేద కుటుంబం నుంచి కిందిస్థాయి నుంచి కష్టపడి ఎదిగి ఈ స్థాయికి వచ్చానని, ప్రభుత్వం తనపై నమ్మకం ఉంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు అప్పగించినందుకు చాలా ఆనందంగా ఉంది ఎపిరాష్ట్ర ప్రభుత్వ ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ జల్లా సుదర్శన రెడ్డి అన్నారు. డైరెక్టర్‌గా బాధ్యతలు చేపటిన తరువాత కడపకు వచ్చిన సందర్భంగా ఆయన్ను సోమవారం సాయంత్రం కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీ.వీ. రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు పి.ఎస్. బాలసుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి వై.టి.జె. కెనడి, బార్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేసి సన్మానించడంతోపాటు జ్ఞాపికలు అందజేశారు. మొదటగా కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి మాట్లాడుతూ జల్లా సుదర్శనరెడ్డి అంచలంచలుగా ఎదిగి ఇప్పుడు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన వద్ద జూనియర్‌గా ప్రాక్టీసు మొదలుపెట్టి ఈ స్థాయికి ఎదిగడం ఆనందంగా ఉందని సీనియర్ న్యాయవాది లక్ష్మీనారాయణ చెప్పారు.

అలజడి సృష్టించడమే బిజెపి లక్ష్యం

ప్రజాశక్తి -కడప అర్బన్

ప్రశాంతంగా దేశంలో ఎదో ఒక అలజడిని సృష్టించి పబ్బం గడువు కోవడమే భారతీయ జనతా పార్టీ ప్రధాన లక్ష్యమని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి పడకుండా, ప్రశ్నించే వారు ఉండరాదని ప్రజలను ప్రక్క దోవపట్టించడమే లక్ష్యంగా బిజెపి పరిపాలన సాగుతుందని ఆరోపించారు. బిజెపి వారు చేసిన ప్రధాన తప్పులను కప్పిపుచ్చేందుకు లేని సమస్యలను సృష్టించి ప్రజల దృష్టిని మరలించడమే ప్రధాన ఎజెండా అని పేర్కొన్నారు. కర్ణాటక ఓటమి దృష్టిని మరల్చేందుకు మణిపూర్ హింసాకాండాను తెరపైకి తెచ్చారని విమర్శించారు. సర్వేల ప్రకారం 2024లో బిజెపికి 135 సీట్లు కూడా రావని తేల్చడంతో బిజెపి కరోనా కంటే భయంకరమైన యూనిఫామ్ సివిల్ కోడ్‌ను తెరపైకి తీసుకురావాలని పావులు కదుపుతుందన్నారు. ప్రజలు యూనిఫామ్ సివిల్ కోడ్ గురించి వ్య తిరేకించాలని, లేకపోతే దేశానికి ప్రజలకు తీరని నష్టం కలుగుతోందని హెచ్చరించారు.

'జగనన్న సురక్ష'ను పటిష్టంగా అమలు చేయాలి

కడప : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ఉపయోగ సంక్షేమ పథకాల ఫలాలు అర్హత ఉండీ ఇంకనూ అందుకోలేకపోయిన వారందరికీ 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా లబ్ది చేకూర్చాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్, జెసి గణేష్ కుమార్, నగర కమిషనర్ ప్రవీణ్ చంద్‌లతో పథకం నిర్వహణకు సంబంధించి విసి ద్వారా ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, కమిషనర్లు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బందితో దిశానిర్దేశం చేశారు.

ఏడుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

కడప అర్బన్ : ఖైదీ పరారు విషయంపై డీఐజీ ఆదేశాల మేరకు ఎస్‌పి కేకేఎన్ అన్బురాజన్ ఏడుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు వేశారు. వివరాలు.. కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడ జైలులో రిమాండ్ ఖైదీ ఎం. నాగిరెడ్డిని కొండాపురంలో ఓ దొంగతనం కేసుపై జమ్మలమడుగు కోర్టులో ప్రవేశపెట్టారు. తిరిగి ధార్వాడ జైలుకు తీసుకెళ్తుండగా గత గురువారం రాత్రి కొండాపురం పోలీస్ స్టేషన్‌లో పోలీసుల కళ్లగప్పి పరారయ్యాడు. ఈ విషయంపై కడప ఎఆర్ ఎఎస్ఐ సుధాకర్, ఎఆర్‌పిసి నాయక్, ఎఆర్ పిసి దేవానంద్, కొండాపురం పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ ఉత్తమరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివశంకర్రెడ్డి, రాంబాబు, పి.వి రమణను సస్పెండ్ చేశారు. పరారైన ఎం. నాగిరెడ్డి పై సుమారు 90 కేసులు ఉన్నట్లు సమాచారం.

రైతు బజార్‌లో దళారీ వ్యవస్థను నిర్మూలించాలి

కడప అర్బన్ : రైతు బజార్‌లో రైతులు మాత్రమే ఉండేలా చూడాలని, దళారీ వ్యవస్థను నిర్మూలించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి కోరారు. సోమవారం రైతు బజార్ల రాష్ట్ర సిఇఒ నందకిషోర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ అధిక ధరలకు అమ్ముతున్న కిరాణా షాపులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ జోక్యం నివారించాలని పేర్కొన్నారు. రైతులకే స్టాల్స్ కేటాయించాలని కోరారు. డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మినరల్ ఆర్వో ప్లాంట్‌ను మరమ్మతు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి ఆదివారం క్లినింగ్ ఛార్జీ పేరుతో రూ. 50, రూ.100 వసూళ్లను ఆపాలని కోరారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

చింతకొమ్మదిన్నె: రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యానశాఖ సలహాదారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్ర ఉటుకూరును సందర్శించిన అనంతరం శాస్త్రవేత్తల సమావేశంలో ఏరువాక కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం సాంకేతిక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఆచరించాల్సిన పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు వివరించాలని ఆయన శాస్త్రవేత్తలకు సూచించారు. జిల్లాలో ఆముదం, పొద్దుతిరుగుడు వంటి పంటల విస్తీర్ణాలను పెంచాలని చెప్పారు. కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త డాక్టర్ వీరయ్య , ఏరువాక కేంద్రం, కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

కడప అర్బన్ : నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో సోమవారం సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.అంజనేయ ప్రసాద్ అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సుప్రియతో కలిసి పరీక్ష నిర్వహణ గదులను తనిఖీ చేశారు .వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.అంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

సిసి రోడ్డుకు భూమి పూజ

పోరుమామిళ్ల : పట్టణంలోని బలిజ కోట వీధిలో రాజ్యసభ సభ్యుడు సి.ఎం. రమేష్ నిధుల నుంచి మంజూరైన రూ.30 లక్షలతో నిర్మించబోయే సిసిరోడ్డుకు సోమవారం మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని వీధులలో సిమెంట్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడు సి.ఎం. రమేష్ ను అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారని చెప్పారు.

ప్రజాసంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అట్లూరు

అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లల్లో అభివృద్ధి పథకాలను అమలుచేసి ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి వివరించగలుగుతున్నామని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసిపి పాలన ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు సోమవారం మండల పరిధిలోని కొండూరు పంచాయతీలో దున్నుతల రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కుల మత భేదాలు పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. విద్య వైద్యం అందరికీ సమానంగా అందించగలుగుతున్నామని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరిని విస్మరించమని అన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరి రామకృష్ణారెడ్డి, జిల్లా పశు గ్రానాభివృద్ధి చైర్మన్ మాధవ రెడ్డి, అటవీ శాఖ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, అట్లూరు సహకార బ్యాంకు అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వైసిపి నాయకులు రెడ్డయ్య అధికారులు పాల్గొన్నారు.

వేమన పద్యాలు జీవన గమనాలు : విసి

కడప అర్బన్ : తెలుగువారందరి పరిచయం ఉన్న గొప్ప వ్యక్తి వేమన అని సమాజంలోని రుగ్మతలపై పద్యం అనే బాణాలను ఎక్కుపెట్టి ప్రజలను చైతన్యం చేసిన సహజకవి వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. సోమవారం వైవీయూ ప్రధాన ద్వారం వద్ద యోగివేమన విగ్రహ సుందరీకరణ చేసిన నూతన విసి చేతులమీదుగా పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగివేమన విశ్వవిద్యాలయానికి వేమన పేరు ఏర్పాటు చేయడమే గొప్ప ఆలోచన అన్నారు. కార్య క్రమంలో రిజిస్ట్రార్ వెంకట్ సుబ్బయ్య, ప్రిన్సిపల్ రఘునాథ రెడ్డి పాలకమండలి సభ్యురాలు ఆచార్య పి.పద్మ, విశ్వవిద్యాలయ ఇంజినీరు రాజశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వివిధ విభాగాల డీన్లు, ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, స్కాలర్లు పాల్గొన్నారు.

23 నుంచి వైవీయూ డిగ్రీ పరీక్షలు

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఈనెల 23 నుంచి రెండు, నాలుగు, ఐదు, ఆరు సెమిస్టర్ల పరీక్షలు (రెగ్యులర్, బ్యాక్లాగ్) ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా జులై 20 వరకు ఉంటాయని పేర్కొన్నారు. 81 కళాశాలలకు సంబంధించిన 42,128 మంది విద్యార్థులు 57 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్స్ ను తాము చదువుతున్న కళాశాలల నుంచి పొందాలని పేర్కొన్నారు. పరీక్షలకు హాల్ టికెట్ తో పాటు కళాశాల ఇచ్చిన గుర్తింపు కార్డును కూడా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో మంచినీటి వసతి ఏర్పాటు, మహిళ కోసం ప్రత్యేక టాయిలెట్స్ ఉపయోగ స్థితిలో ఉండేలా చూడాలని కళాశాలలను తెలిపారు.

డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌కు సన్మానం

కడప : రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ రెబల్ అహ్మద్‌ను వైసిపి సీనియర్ నాయకులు సుభాన్ బాష సన్మానించారు. సోమవారం కడప నగరం ఎన్‌టిఆర్ సర్కిల్‌లో స్థానిక కార్పొరేటర్లు షంషేర్ అక్బర్ చాక్లెట్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుంతబజార్ మస్జీద్ మౌళి సాహెబ్, సోషల్ వర్కర్స్ మన్సూర్, తన్వీర్, షబ్బీర్, స్థానిక యువకులు రియాజ్, బాబు, అలీ షరీఫ్, ముబారక్ పాల్గొన్నారు.

యోగా సాధన చేస్తున్న విద్యార్థులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - కడప

విద్యార్థులు మానసిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు రోజూ యోగా చేయడం ఎంతో అవసరమని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా సోమవారం విద్యార్థులకు మూడు రోజుల యోగా శిక్షణా కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అందరికీ యోగా శిక్షణ చాలా అవసరమని, ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడంలో, సరైన ఆరోగ్యకరమైన జీవనశైలిని సాగించడానికి యోగా గొప్ప సాధనమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శివరామకృష్ణ, ఎ నాగరాజు, సావిత్రి లను ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు అధ్యాపకులు పాల్గొనడం ఎంత అభినందనీయమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

రాష్ట్రానికి చారిత్రక అవసరం : పిసిసి

కడప : ప్రస్తుతం దేశంలో గాంధీయేవాదానికి, గాడ్సేవాదానికి మధ్య పోరాట సైదాంతిక పోరు జరుగుతుందని ఈ నేపథ్యంలో అటు దేశానికి, ఇటు రాష్ట్రానికి రాహుల్ గాంధీ నాయకత్వం ఒక చారిత్రక అవసరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 53వ పుట్టినరోజు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు పండ్లు పంచారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యానికి నియంతృత్వానికి, అ గాంధీయవాదానికి మధ్య గాడ్సేవాదానికి సైదాంతిక పోరాటం జరుగుతుందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో వైసిపిని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని చెపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నజీర్ అహ్మద్, బండి జకరయ్య, సత్తార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లకుంట శ్రీరాములు, విష్ణుప్రీతం రెడ్డి, బొజ్జ తిరుమలేష్, ప్రసాద్, మల్లెం విజయభాస్కర్, ధ్రువ, చంద్రశేఖర్ రెడ్డి, చార్లె స్, ఆరిఫ్లా, అలీ ఖాన్, పుల్లయ్య, శ్యామలాదేవి, కులాయప్ప, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. **నిరాశ్రయులకు పండ్లు పంపిణీ :** రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రకాష్ నగర్‌లోని స్నేహాలయ నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, కడప నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి పండ్లు పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న తులసిరెడ్డి

రాహుల్ గాంధీ దేశానికి ఆశాకిరణం

ప్రజాశక్తి - వేంపల్లె

కేక్ పంపిణీ చేస్తున్న తులసిరెడ్డి

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దేశానికి ఆశాకిరణమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధృవ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలోని మదర్ థెరిస్సా అనాథ వృధాశ్రమంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తులసిరెడ్డి కేక్ కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెసు నాయకులు ఉత్తన్న, అమర్, సుబ్బరాయుడు, శివ, రామకృష్ణ, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ పేదల కష్టం తెలిసిన నాయకుడని ఆ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్ తెలిపారు. రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు పటాన్ మహ్మద్ రఫీ, పట్టణ అధ్యక్షుడు జిలానీబాషా, జిల్లా కార్యదర్శి అబ్దుల్ వదూద్‌ఖాన్, అడ్వకేట్ పండిట్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాన్ని మార్చాలి

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీ సమీపంలో ఉన్న బ్రాందీ షాపును తొలగించాలని తూగుట్ల మధుసూదన్‌రెడ్డి కోరారు. గత నెలలో బ్రాందీషాపు వద్ద నిరసన తెలిపి ఆర్‌డిఒ వెంకటేశులు, మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డికి వినతిపత్రమిచ్చినా ఫలితంలేదన్నారు. మహిళలకు అధికారులు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ మద్యం దుకాణం ఉండడం వల్ల మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే షాపును మార్చాలని, లేదంటే నిరసన చేపడుతామన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కారం

- రిటైర్డ్ డిఎస్‌పి ఖలీల్ సౌదాగర్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించుకోవచ్చని రిటైర్డ్ డిఎస్‌పి ఖలీల్ సౌదాగర్ తెలిపారు. స్థానిక తన అతిథిగృహంలోని కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని నెలలుగా పరిష్కారంకాని సమస్యలను స్పందనలో అర్జీ నమోదు చేయగానే అధికారులు స్పంది స్తారన్నారు. కేవలం ఒక్క రోజులోనే సమస్యలను పరిష్కరించేలా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినందుకు సిఎంకు ఎస్ఎంఎస్ కంపెనీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

రామచంద్రనగర్‌లో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి - కొండాపురం

గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి మండల కేంద్రంలో రామచంద్ర నగర్ పునరావాస కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు సమస్యలు స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత త్వరగా నీటి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. విద్యుత్, సిమెంటు రోడ్లు, డ్రెయినేజీ సమస్యలపై కూడా సంబంధిత అధికారులను పిలిపించి వాటిపై చర్చించారు. ఆయన వెంట యంపిడి నాగ ప్రసాద్, ఆనంద్, చింతా రాజారెడ్డి, తిమ్మాపురం శేఖర్, కొండు వాసుదేవరెడ్డి, కొండు రామిరెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, రామాంజుల్ రెడ్డి, బుజ్జి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. కదిరి తాలుకా తలుపులు మండలం సంగటివారిపల్లె గ్రామానికి చెందిన రాము, లక్ష్మీదేవి కుమార్తె అమృత పుట్టిన రోజు వేడుకలను వృద్ధాశ్రమంలో నిర్వహించారు. అన్నదానం చేశారు. మిఠాయిలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు లక్ష్మయ్య, ఆంజనమ్మ, రామాంజనేయులు, అంజనమ్మ, పెద్ద గంగన్న, చిన్న గంగన్న, జోనప్ప, కుళాయప్ప, లక్ష్మీదేవి, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

21న మండలస్థాయి క్రీడాపాఠశాల ప్రవేశ ఎంపికలు

ప్రజాశక్తి - దువ్వూరు

ఈనెల 21న ఉదయం 10గంటలకు పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు. 4, 5వ తరగతి చదివే విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం కోరే వారు 9రకాల అంశాలల్లో పరీక్షలు చేయాల్సి ఉందన్నారు. ఆసక్తిగల వారు 90527 27578 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

చాపాడు : మండలస్థాయి క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. మండల పరిషత్ పాఠశాలలు, యాజమాన్య ప్రాథమిక పాఠశాలలలోని 4వ తరగతి విద్యార్థులు 2014 ఆగస్టు 1వ తేదీ నుంచి 31 జూలై 2015 మధ్య జన్మించి ఉండాలన్నారు. 5వ తరగతి వారు 2013 ఆగస్ట్ 1 – జూలై 31, 2014 మధ్య జన్మించి ఉండాలన్నారు. వీరికి బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు కో–ఆర్డినేటర్ కె.రాజసింహను సంప్రదించాలన్నారు. వివరాలకు 79895 65195 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

క్రైం కార్నర్

పెన్నా నదిలో పడి యువకుడి మృతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని పొట్లదుర్తి గ్రామం వద్దనున్న పెన్నా నదిలో పడి రంగా నరసింహరాజు (25) అనే యువకుడు సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్రొద్దుటూరు రామేశ్వరం సాయిబాబా కాలనీకి చెందిన రంగ నరసింహారాజుకు మతిస్థిమితం సరిగాలేదు. పొట్లదుర్తిలోని తన బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళుతుండగా ప్రమాదవశాత్తూ పెన్నా నది నీటి గుంటలో పడ్డాడు. మృతుని అన్న నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నటు ఎస్ఐ తెలిపారు.

మహిళలను వ్యభిచారంలోకి లాగుతున్న ముఠా అరెస్టు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరులో క్షుద్ర పూజల పేరుతో మహిళలను వ్యభిచార కూపంలోకి లాగుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో 5మంది పురుషులు, ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు అడిషనల్ ఎస్‌పి ప్రేరణకుమార్ విలేకరులకు తెలిపారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆమె మాట్లాడుతూ సమాచారం మేరకు వీరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఒక బాబా ద్వారా క్షుద్ర పూజకు డబ్బులు తీసుకున్నామని నిందితులు విచారణలో వెల్లడించారని తెలిపారు. బాబాను పట్టుకునేందుకు స్పెషల్ టీం ఏర్పాటు చేశారన్నారు. నిందితులు తిరుపతి, కర్నూలు, నెల్లూరు ప్రాంతాల నుండి వచ్చినట్లు ఎఎస్‌పి తెలిపారు. తొందరలోనే విచారించి బాబాను అదుపులోకి తీసుకుంటామన్నారు. అరెస్టు అయినవారిలో నంద్యాలకు చెందిన జిట్టా రవికుమార్ అలియాస్ కంభగిరిస్వామి, అనంతపురానికి చెందిన వసారింటి నాగరాజు, వసారింటి కంబగిరి రాముడు, వడ్డే వెంకటేష్, కర్నూలుకు చెందిన మార్కె కంబగిరి రాముడు, మొట్టే కాంతమ్మ, తిరుపతికి చెందిన పొలిచర్ల ప్రియ ఉన్నట్లు ఆమె వివరించారు.

నిధులు మంజూరైన రెండు రోజుల్లో నగదు జమ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన రెండు రోజులకే ముంపు బాధితులకు రూ.3.25 లక్షలు అదనపు పరిహారం వారి బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయనున్నట్లు ఆర్‌డిఒ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దాదాపు 8000 అర్జీలు వచ్చాయని, ఇంకా వెయ్యి మంది దాకా నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. వారు ఎక్కడున్నా తహశీల్దార్ కార్యాలయంలో ఆధార్, బ్యాంకు జిరాక్స్ కాపీలు ఇవ్వాలన్నారు. 14 గ్రామాల నుంచి పరిహారానికి అర్హులైన వారి జాబితాను సేకరించామన్నారు. గతంలో రూ.6.75 లక్షలు అందిన వారికి మిగిలిన అదనపు పరిహారం ఇవ్వడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కూడా సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. గతంలో ఎస్ఇఎస్‌లో పేరు మిస్ అయిన వాటిపై ఎలాంటి ఆర్డర్ పైనుంచి రాలేదన్నారు. అయితే వారు కూడా దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో ఎస్ఇఎస్‌లో

ఆర్‌డిఒ శ్రీనివాసులకు అర్జీ అందజేస్తున్న ముంపు బాధితులు

పేరు ఉండి రూ.6.75 లక్షలు రానివారికి నేరుగా రూ.10 లక్షలు జమ చేస్తామన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడమే ఆలస్యమని తమ వైపు నుంచి పూర్తి డేటా సేకరించామన్నారు.

ప్రతి ఇంటికెళ్లి సమస్యలను గుర్తించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను గుర్తించాలని మండల ప్రత్యేకాధికారి సురేష్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లతో జగనన్న సురక్ష పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1 నుంచి జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలు నిర్వహించే సమయానికి వాలంటీర్లు ప్రతి ఇంటికెళ్లి వారి సమస్యలను గుర్తించాలన్నారు. కుల, ఆదాయ, మ్యుటేషన్, సిసిఎల్ ఆర్‌సి వంటి 9రకాల ధృవీకరణ పత్రాలు ప్రజలకు ఉచితంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభానీ, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణవేణి, ఎఒ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దువ్వూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి ఓబులేసు నందన్ మాట్లాడుతూ గ్రామాల్లో జూలై 1నుంచి 20వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి సచివాలయం పరిధిలోని గ్రామాల్లో ఎంపిడిఒ బృందం, తహశీల్దార్ బృందం పర్యటించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, డిటి అలీఖాన్, విద్యుత్ శాఖ ఎఇ వీరారెడ్డి పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని క్లీనికల్ సైకాలజిస్ట్ ఎస్.రాధిక సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ అయేషా సుల్తానా ఆధ్వర్యంలో క్లీనికల్ సైకాలజిస్ట్ ఎస్.రాధిక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ మానసిక రోగులను నిరంతరం గమనిస్తూ ఉండాలన్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అలాంటి అవకాశం వారికి రాకుండా గమనించాలన్నారు. ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులు గమనిస్తూ మానసిక వైద్యుల దగ్గర చికిత్స చేయించాలన్నారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎస్.అయేషా సుల్తానా మాట్లాడుతూ మానసికంగా బలంగా ఉన్నప్పుడే శారీకరంగా కూడా బాగుంటామన్నారు. మనోవైకల్యంతో ఇబ్బంది పడుతున్నవారు కడప రిమ్స్ వైద్యశాలలో మానసిక వైద్య సేవలు ఉచితంగా పొందవచ్చని సూచించారు. మానసిక వ్యాధి ఉన్న వారు తనలోతాను మాట్లాడుకోవడం, అనుమానం, భయం, నిద్రలేమితోపాటు ఆందోళన, నిస్సహాయత, ఎవరో తనను చంపుతారనే భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఉంటుందన్నారు. ఇలాంటి

అవగాహన కార్యక్రమంలో వైద్య ఉన్నతాధికారులు

లక్షణాలున్న వారు వెంటనే మానసిక వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సైక్రియాటిస్ట్ సోషల్ వర్కర్ పి.భాస్కర్, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సిహెచ్ఒ వెంకటసుబ్బమ్మ, సూపర్‌వైజర్స్ శోభన్‌బాబు, కృష్ణప్రియ, సిహెచ్ఒలు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, వెంకటేశ్వర్లు, రోగులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లకు అనుమతులు ఆపాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కొండాపురం మండలం పొట్టిపాడు, జమ్మలమడుగు–అంబవరం గ్రామ సమీపంలోని ఇసుక రీచ్‌లకు ఉన్న అనుమతులను వెంటనే నిలిపేయాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ముద్దనూరు రోడ్డులోని పెన్నానది వంతెన పడమటి భాగాన ఇసుక రీచ్‌కు కొత్తగా వేసిన రోడ్డులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెన్నానది గర్భ శోకం వైసిపి నాయకులకు వినపడడం లేదన్నారు. ఎమ్మెల్యే,ఆయన అనుచరులు ఇసుక తోలడానికి రోడ్డు వేస్తా ఉన్నా అధికారులు చూసీ చూడనట్లు ఉండడం ఏమిటని ప్రశ్నించారు. అనుమతి ఉందా అని ఎన్‌ఫోర్స్‌మెర్ అధికారి, ఆర్‌డిఒను అడిగితే లేదని చెబుతున్నారన్నారు. పెన్నానదిలో తాగు, సాగునీటికి మోటర్లు ఉన్నాయని తెలిపారు. విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తే ఆ గ్రామాల భవిష్యత్ ఎంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అనుమతులు ఇవ్వకుండా ఆపాలన్నారు. అంతగా అవసరం ఉంటే గండికోట బ్యాక్ వాటర్‌ను తగ్గించి అక్కడ ఇసుకను తరలిస్తే నీటిమట్టం పెరిగే అవకాశం ఉందన్నారు. అనుమతులు ఆపని పక్షంలో ఆయా గ్రామాల ప్రజలతో కలిసి ఇసుక సత్యాగ్రహం జిల్లా వ్యాప్తంగా చేపడుతామని నారాయణరెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పొన్నతోట శీను, మల్లికార్జున, రాజశేఖర్, గూడెం చెరువు అంజి, పొన్నతోట, అంబవరం, గూడెం చెరువు, అనంతగిరి, పాటి, బొమ్మేపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విజ్ఞానానికి నెలవు గ్రంథాలయాలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ లింగాల ఉషారాణి

పులివెందుల రూరల్ : విజ్ఞానానికి నెలవు గ్రంథాలయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి పేర్కొన్నారు. పులివెందుల గ్రంథాలయంలో పనిచేస్తున్న గ్రంథాలయ అధికారి కృష్ణకిషోర్‌రెడ్డి అనంతపురం జిల్లా కదిరికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆమె కృష్ణకిషోర్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం ఉషారాణి మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునిక సమాజంలో చిన్నారులు, పెద్దలు సెల్‌ఫోన్లకు అలవాటు పడుతున్నారని, ఆ సమయాన్ని గ్రంథాలయాల్లో వెచ్చించి పుస్తకాలను చదవడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. కృష్ణకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్లుగా పులివెందుల ప్రజలు తనను ఎంతగానో ఆదరించారన్నారు. అన్ని కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి, ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల మండలం వైసిపి పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులకు, ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పులివెందుల గ్రంథాలయ అధికారిగా కోరగుంటపల్లెలో పనిచేస్తున్న కిరణ్‌కుమార్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు.

ఎన్ఎస్ఎల్ కర్మాగారంలో అగ్నిప్రమాదం

పులివెందుల రూరల్ : పులివెందులలోని ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ కర్మాగారంలో సోమవారం ఉదయం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దూది యార్న్, ఫర్నీచర్ కాలిపోవడంతో దాదాపు రూ.30 లక్షలకు పైగా నష్టం జరిగినట్లు సిబ్బంది తెలిపారు. కర్మాగార సిబ్బంది ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఎన్ఎస్ఎల్ వారు తెలిపారు.

వ్యవసాయ రంగానికే ప్రభుత్వ ప్రాధాన్యత

ముద్దనూరు : ప్రభుత్వం వ్యవసాయ రంగానికే ప్రాధాన్యతనిస్తూ ఎన్నో పథకాలను అమలు చేస్తోందని మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి తెలిపారు. మండలంలోని నల్లబల్లె గ్రామంలో సోమవారం మునిరాజారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ప్రధానమంత్రి కృషి సంచాయీ యోజన జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఉత్పాదకత పెంపుదల నిధులతో మంజూరైన వ్యవసాయ పవర్ స్ప్రేయర్స్, నీటి పైపులను పంపిణీ చేశారు. బొందలకుంట ఆర్‌బికెలో సబ్సిడీ వేరుశెనగ కాయలు రైతులకు అందజేశారు. ప్రాజెక్టు ఆఫీసర్ కల్యాణి, ఎఒ వెంకటకృష్ణారెడ్డి, వైసిపి నాయ కులు శ్రీనివాసులు, మద్దిలేటి, సింగల్ విండో డైరెక్టర్ జెట్టి సూర్యప్రతాప్, రవికుమార్, మదన్‌మోహన్‌రెడ్డి, తిరుమలరెడ్డి, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

వేంపల్లె : 2014 ముందు నాటికి సర్వీస్‌లో ఉండి పని చేస్తున్న 10117 మంది ఒప్పంద ఉద్యోగులను కూడా రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని ఎపి పాలిటెక్నిక్ ఒప్పంద అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవర్ధన్ నాయుడు కోరారు. మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధి వద్ద సోమవారం సంఘం ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. అలాగే ఒప్పంద అధ్యాపకులు అందరినీ క్రమబద్ధీకరించేలా సిఎం జగన్‌రెడ్డికి తెలియజేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. జనరల్ సెక్రటరీ కృష్ణ, జాయింట్ సెక్రటరీ దినకర్ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సాయి రాజు, ట్రెజరర్ బాలకృష్ణ, ఆర్గనైజేషన్ సెక్రటరీ దుర్గ మల్లేశ్వరి, వెంకట సుబ్బయ్య, సురేష్‌కుమార్, పలువురు ఒప్పంద ఉద్యోగులు పాల్గొన్నారు.

పందెంలో నంద్యాల ఎడ్లు ఫస్ట్

చాపాడు : భద్రిపల్లెలో దిగంబర వీరయ్య స్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన ఎడ్ల పందెంలో నంద్యాల జిల్లా పెద్దకొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి ఎడ్లు మొదటి బహుమతి కైవసం చేసుకున్నాయి. రెండవ బహుమతి చక్రాయిపేటకు చెందిన రవీంద్రనాథ్‌రెడ్డి ఎడ్లు, మైదుకూరుకు చెందిన కుర్రా వెంకటేష్ యాదవ్ ఎడ్లు మూడవ బహుమతిని సాధించాయి. .కర్ణాటక రాష్ట్రం రాయచూర్ పాలకొండొడ్డికి చెందిన కాజా హుస్సేన్ ఎడ్లు నాలుగవ బహుమతి, ప్రకాశం జిల్లా బురుజుపాలెంకు చెందిన సోహిత్ రెడ్డి ఎడ్లు 5వ బహుమతి, గోసులవారిపల్లెకు చెందిన వెంకటరమణారెడ్డి ఎడ్లు 6వ బహుమతి, బాలయ్యగారిపల్లెకు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఎడ్లు 7వ బహుమతి కైవసం చేసుకున్నాయి. మొదటి బహుమతిగా రూ.60వేలు గ్రామ సర్పంచు గుత్తి మల్లేశ్వరి, రెండవ బహుమతిగా రూ.50 వేలు ఇరగంరెడ్డి కార్తీక్‌రెడ్డి, అలాగే ఇతన బహుమతులను పలువురు ఎడ్ల యజమానులకు అందజేశారు.

ఎపికార్ల్ సిఇఒకు అవార్డు

పులివెందుల రూరల్ : పులివెందులలో ఉన్న ఎపి కార్ల్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న వై.రమణారెడ్డికి రిఫాసిమెంటో ఇంటర్నేషనల్ న్యూఢిల్లీ వారు ఏషియన్ అడ్మైరబ్ల్ అచీవర్స్–2023 అవార్డును అందజేశారు. పశు పరిశోధనా రంగం నుంచి ఆసియాలో ఆయన ఒక్కరే 2023 సంవత్సరానికి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. పశుపోషణ విభాగంలో 22ఏళ్లు చేసిన కృషికి గానూ ఈ గుర్తింపు లభించింది. పశు పోషణ విభాగంలో రమణారెడ్డి కృషికి ఇప్పటికి 17 రాష్ట్ర, జాతీయ అవార్డులు, నాలుగు జాతీయ అకాడమీ ఫైల్స్ వచ్చాయి. ఈ అవార్డు పుస్తకాన్ని పంపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

శాశ్వత మంచినీటి పరిష్కారం

లింగాల : దిగువ లింగాల గ్రామానికి రాబోయే కాలంలో ఎలాంటి మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని కడప పార్లమెంట్ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పులివెందుల ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి పాడా నిధులు కింద రూ.24 లక్షలు మంజూరు చేశారు. దీంతో ఎగువ లింగాలలోని పాత చెరువు వద్ద రెండు బోర్లు ఏర్పాటు చేశారు. దిగవలింగాల్లోని నీటి ట్యాంకు పైపులు ఏర్పాటు చేశారు. మంచినీటిని ట్యాంక్‌కు వదిలారు. అనంతరం ప్రజలు చంద్రశేఖర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE: KADAPA.

I.A.No. 1470/2022

A.S.No. /2022

1. Golukonda Krishnappa, S/o G.V.Gopal Setty, aged 70 years, Hindu,
2. Golukonda Satyanarayana, S/o G.V.Gopal Setty, aged 67 years, Hindu,

Both are residing at Vallur Village and Mandal, Kadapa District. **...Petitioners/Appellants**

Vs

1. Smt. Obbineni Sivamma, W/o O.Subba Reddy, aged 47 years, Hindu, resident of Vallur Village and Mandal, Kadapa District.
2. A.Rouf, Imperial Infra Developers, #3/100, Sivalinga Street, beside Dr.Gangadhar Hospital, near NTR Circle, Kadapa.

...Respondents No.1&5/ Respondents No.1&5

NOTICE TO RESPONDENTS NO.1&5

పై దావాలోని పిటిషనర్స్ కడప అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు O.S.No.504/2012 Decree and Judgment పైన కడప జిల్లా కోర్టులో అప్పీలు దాఖలు చేసి ఉన్నారు. సదరు అప్పీలు దాఖలు చేయటంలో 9రోజులు ఆలస్యం అయినది. సదరు ఆలస్యమును మన్నించి, అప్పీలు నెంబరు చేయమని పై పిటిషనర్స్ పై కోర్టులో అప్పీలుతో పాటు పై పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషన్‌లో మీ హాజరు నిమిత్తమై వాయిదా 26.07.2023న ఉన్నది. కావున మీరు 26.07.2023న ఉదయం 10.30 గం.లకు పైకోర్టులో స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By order of Court//

P.RAJENDRA PRASAD

Advocate for Petitioner

జనం గుండెల్లో.. జగన్ పదిలం

ప్రజాశక్తి - పెద్దముడియం

నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో పదిలమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని భీమగుండం గ్రామంలో సోమవారం ఆయన నూతన సచి వాల యాన్ని ప్రారం భించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో జగన్ ప్రజలకు నవరత్నాలను సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటితో ప్రజలను వారి జీవన విధానాలను అభివృద్ధి వైపు నడిచేలా ప్రజల జీవితాలకు బంగారు బాటలు వేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణయ్య, ఎస్ఐ శ్రీని వాసులు, గ్రామ వైసిపి నాయకులు డి.రాఘవేంద్రారెడ్డి సర్పంచు, పుల్లయ్య, గ్రామ ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు.

కొత్త బైక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

బైక్‌నుఆవిష్కరిస్తున్న అభిషేక్‌రెడ్డి

పులివెందుల అంబకపల్లె రోడ్డులో ఉన్న హీరో శివప్రియ ఆటోమొబైల్స్ షో రూంలో సోమవారం హీరో ఫ్యాషన్ ప్లస్ కొత్త వర్షన్ బైక్‌ను డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివప్రియ ఆటోమొబైల్స్ యజమాని ఎం.మల్లికార్జున్‌రెడ్డి హీరో కంపెనీకి చెందిన కొత్తగా వచ్చిన హీరో ఫ్యాషన్ బైకు బాగుందని, అంతేకాకుండా మేము మా కస్టమర్లకు మంచి సర్వీసింగ్ కూడా అందిస్తున్నామని వివరించారు. అలాగే ఈ నూతన బైకును ఆవిష్కరించేందుకు వచ్చిన వైఎస్ అభిషేక్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. బైక్ ఆవిష్కరించిన అనంతరం అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో యువత ఎక్కువ బైకులపై మక్కువ చూపుతున్నారని హీరో సంస్థలు కూడా యువతకు తగ్గట్టే కొత్త కొత్త వర్షన్ తీసుకువస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా నాణ్యమైన మెరుగైన బైకులను అందించాలని అన్నారు. కార్యక్రమంలో శివప్రియ ఆటోమొబైల్స్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌కు భవనం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న పాత్రికేయులు

పట్టణంలో ప్రెస్‌క్లబ్‌కు భవనాన్ని కేటాయించాలని జమ్మలమడుగు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నరసింహారెడ్డి, పాత్రికేయులు కోరారు. ఆ మేరకు వారు సోమవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రజలకు అన్ని రకాల సమాచారాన్ని నిత్యం ఎప్పటికప్పుడు అందజేస్తున్నారన్నారు. ప్రెస్‌క్లబ్‌కు స్థలం, భవనం కానీ లేకపోవడం వల్ల పాత్రికేయులు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్థానిక పెన్షనర్ భవనం పక్కన ఉన్న స్థలం లేదా ఎంపిడిఒ కార్యాలయంలోని ఖాళీ భవనం, గంగమ్మ దేవాలయం వెనుక భాగాన పాఠశాల స్థలంకానీ ఇవ్వాలని కోరారు. ఇందుకు ఆర్‌డిఒ శ్రీనివాసులు స్పందిస్తూ వినతిపత్రాన్ని తహశీల్దార్ గుర్రప్పకు రెఫర్ చేశారు. అనంతరం ఆర్ఐ జహీరుద్దీన్‌కు ఫోన్‌చేసి వెంటనే వారు సూచించిన స్థలాలను పరిశీలించి తమకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

- సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

ప్రజాశక్తి - వేంపల్లె

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తున్నట్లు సర్పంచు రాచినేని శ్రీనివాసులు తెలిపారు స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సోమవారం జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచు మాట్లాడుతూ పదో తరగతిలో పాఠశాల ప్రథమ స్థానంలో రాణించిన ముగ్గురు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాల పేరుతో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు. తద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం అనేది ఉంటుందన్నారు. ప్రభుత్వ ఇచ్చిన ప్రోత్సాహ నగదును విద్యా కోసం ఖర్చు చేసుకోవాలని కోరారు. అత్యధిక మార్కులు సాధించిన డి.చందన అనే విద్యార్థికి మొదటి బహుమతిగా రూ.3వేలు, రెండవ బహుమతిగా జి.భానుశ్రీకి రూ.20వేలు, మూడవ బహుమతి కి ఎంపికైన ఎస్.సాహితీకి రూ.1000 పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్లస్ అధ్యాపకులు శ్రీని వాసులు, వెంకట్, ఉపాధ్యాయులు రవికిరణ్, ఉషారాణి, పిఇటిలు ఉమా, భారతి, సిఆర్పీ ప్రకాష్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'స్పందన'లో తహశీల్దార్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన సి.గుర్రప్ప అనే రైతు తన భూమి ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా తహశీల్దార్ సుభాని ఇబ్బందులకు గురి చేస్తున్నారని సోమవారం కడపలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై తహశీల్దార్‌ను సుభానిని వివరణ కోరగా.. గుర్రప్ప ఫిర్యాదు మేరకు తన అన్నదమ్ములకు ఇప్పటికే రెండు దపాలుగా ఆర్ఒఆర్ నోటీసులు జారీ చేశామన్నారు. సర్వే నెంబర్ 820లో బాధితుని అన్నదమ్ముల పేరున రికార్డు నమోదై ఉన్నాయని తెలిపారు. రైతు వద్ద నుండి ఒక రూపాయి కూడా తాను డబ్బు వసూలు చేయలేదని వివరించారు. రైతు తనపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు.

IN THE COURT OF THE HONORABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA.

I.P.No. 20/ 2023

C. Mansoor Pasha S/o Ali Saheb, Muslim, aged about 39 years, Aadhar No.6838 6492 0252, Cab Driver, resident of D.No.49/150, Rayalapanthu palli Village, Chintakommadinne Mandal, Kada pa District.

...Petitioner

Vs

1. S. Alla Bakash S/o S. Peeru Shaheb, Muslim, aged about 61 years, Aadhar number not known, business, residing at D.No.49/150, Rayalapan tupalli Village, Chintakommadinne Manda1, Kadapa District.
2. S. Abdul Raheem S/o S. Rasool, Muslim, aged about 41 years, Aadhar number not known, business, Nakash Street, Kadapa City and District.
3. P. Noor Khan S/o P. Mahamood Khan, Muslim, aged about 39 years, Aadhar number not known, business, residing at D.No. 16/ 510-2-1, Ghouse Nagar, Kadapa City and District.
4. Hafeez Ur Rahaman S/o Abdul Razack, Muslim, aged about 58 years, Aadhar number not known, business, residing at D.No.18/286, K.N. B. Street, Kadapa City and District.
5. S. Karimulla S/o Hussen Peera, Muslim, aged about 32 years,Aadhar number not known, business, residing at C.K. Dinne Mandal, Kadapa District.
6. Shaik Mohammad Rafi S/o Shaik Subhani, Muslim, aged about years, Aadhar number not known, business, residing at Plot No.16, Balaji Nagar, (Balaji Vilas) Venkanna Bavi, Kurnool City and District.

...Respondents/ Creditors

That the Petitioner filed the above Insolvency petition before the Hon'ble Addl Senior Civil Judge, Kadapa against the Respondents to adjudicate him as insolvent the same was taken on the as I.P.No.20/2023 and directed the Petitioner to give general publication Hence please and appear on 23.6.2023 at 10.30 a.m. before the Hon'ble Addl senior Civil Judge, Kadapa.

//By order of the Court//

T.MOHAN KRISHNA
DUGGARAJU ARAVIND
Advocates
Kadapa. Cell:9440992631, 9849441072.